ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం

Telephone : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121445

★★

శ్రీ రామనవమికి గుంటూరుజిల్లా తెనాలిలో
శ్రీ దావులూరి సుబ్బారావుగారి స్మారక
వ్యావసాయక పశు వస్తు ప్రదర్శనములు
పశువులన్నియు 1970 ఏప్రియల్ 14 వ తేదీ సాయంత్ర మునకు, ప్రదర్శన ఆవరణలోనికి రావలెను
పోటీలు 15-4-70 ఉదయం గం. 12 లకు ప్రారంభింపబడును.
ఆహ్వాన సంఘార్యక్షులు: దావులూరి రామమోహనరావు

సంపుటి 10 :: సంచిక 258 | విజయవాడ, మార్చి 23, 1970 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

24,882 కోట్ల రూపాయలతో చతుర్థ ప్రణాళిక

సవరించిన ముసాయిదాకు జాతీయాభివృద్ధిమండలి ఆమోదం

ప్రభుత్వరంగానికి 15,902 కోట్లు కాగా, ప్రయివేట్ రంగానికి 8,980 కోట్లు కేటాయింపు

6,606 కోట్ల రూపాయలు రాష్ట్రాల మొత్తం పెట్టుబడి కాగా, ఆంధ్రప్రదేశ్‌కు 420.50 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 22—

చతుర్థ ప్రణాళిక సవరించిన ముసాయిదాను జాతీయాభివృద్ధిమండలి నేడు ఆమోదించింది. ఈ ప్రణాళిక పెట్టుబడి మొత్తం 24,882 కోట్లు కాగా, ప్రభుత్వరంగానికి 15,902 కోట్లు, ప్రయివేటురంగానికి 8,980 కోట్లు కేటాయించారు.

చతుర్థ ప్రణాళికలో రాష్ట్రాల పెట్టుబడిగా 6606 కోట్లు రూపాయలు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ చతుర్థ ప్రణాళిక పెట్టుబడిగా 420.50 కోట్ల రూపాయలు నిర్ణయించారు.

దీనితో రెండు రోజులపాటు జరిగిన మండలి సమావేశం ముగిసింది.

మండలి ప్రణాళికకు స్థూలాభిప్రాయం ద్వారా ఆమోదం తెలిపింది.

ప్రణాళిక వల్ల తమిళనాడు అసమ్మతి వ్యక్తపరచిందని ఆ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ మదిఅళగన్ చెప్పారు.

తమిళనాడు అసమ్మతి

ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి వివరణ

చతుర్థ ప్రణాళిక పెట్టుబడికి తమిళనాడు అసమ్మతి తెలిపినట్టు ఆ రాష్ట్రం ఆర్థిక మంత్రి శ్రీ మదిఅళగన్ చెప్పారు.

అయితే సమావేశం వివరాలను ప్లానింగ్ కమిషన్ సభ్యులకు తెలియజేస్తే తమిళనాడు మంత్రి తన విరసనను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వందన సమర్పణ చేసిన తర్వాత తెలియజేయడం వల్ల దాన్ని రికార్డు చేయలేదని అన్నారు.

కరవు ప్రాంతాలకు ప్రత్యేక సహాయం

తరచు లోటు వచ్చే రాష్ట్రాలకు 1970-71 బడ్జెట్టులో 175 కోట్ల రూపాయలు కేటాయిస్తూ వార్షిక బడ్జెట్టులో చేసిన ప్రతిపాదన వల్ల ఏర్పడిన వివాదం, దాన్ని గురించి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ వివరించిన తర్వాత సడలి పోయింది.

తరచు లోటుబడ్జెట్లను గురిఅయ్యే రాష్ట్రాలకు సహాయం కానుకగా ఇవ్వడంలేదని, ఆ మొత్తాన్ని రుణాల రూపంలో ఇస్తున్నామని ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి వివరించారు.

చతుర్థ ప్రణాళిక సవరించిన ముసాయిదాలో "సహాయపరిక", "సర్దుబాటుకు" గల తేడాను స్పష్టంచేయడం జరిగిందని ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి చెప్పారు.

రాష్ట్రాలకు ఆ విధంగా సర్దుబాటు చేసే మొత్తం చతుర్థ ప్రణాళికలో ఎనిమిది వందలనుంచి 850 కోట్లమేరకు వుండగలదని ఆయన చెప్పారు.

ఈ మొత్తాన్ని అన్ని రాష్ట్రాల పరిస్థితిని జాగరూకతతో పరిశీలించిన తర్వాత ఆయా రాష్ట్రాలకు అందజేయగలమని ఆ ప్రతినిధి చెప్పారు.

చతుర్థ ప్రణాళికకు తుది రూపమివ్వడానికి దాదాపు నాల్గు సంవత్సరాలు పట్టింది. 1961-66తో మూడవ ప్రణాళిక ముగిసింది.

చతుర్థ ప్రణాళిక మొత్తం పెట్టుబడి 24,882 కోట్లు కాగా, ప్రభుత్వరంగం పెట్టుబడి 15,902 కోట్లు వుంటుంది. (ప్రణాళిక ముసాయిదాలో ఇది 14,398 కోట్లు మాత్రమే.)

ప్రయివేటురంగానికి ముసాయిదాలో పదివేల కోట్లు కేటాయిందగా నేడు ఆమోదించిన ప్రణాళికలో 8980 కోట్లు మాత్రమే కేటాయించారు.

ప్రధాని తన ముగింపు ప్రసంగంలో చతుర్థ ప్రణాళికా లక్ష్యాలను అమలు జరప

(మిగతా 4 వ పేజీలో)

చతుర్థ ప్రణాళిక పెట్టుబడులు: వివిధ రాష్ట్రాల వాటా

న్యూఢిల్లీ, మార్చి 22— సవరించిన పెట్టుబడుల చతుర్థ ప్రణాళిక ప్రకారం రాష్ట్రాలకు ఈ క్రింది విధంగా జాతీయాభివృద్ధి మండలి నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ 420.50 కోట్లు, అస్సాం 261.75 కోట్లు, బీహార్ 531.28 కోట్లు, గుజరాత్ 455.00 కోట్లు, హరియానా 225.00 కోట్లు జమ్మూ కాశ్మీర్ 159.40 కోట్లు, కేరళ 258.35 కోట్లు మధ్యప్రదేశ్ 383.00 కోట్లు, మహారాష్ట్ర 898.12 కోట్లు, మైసూర్ 350 కోట్లు, నాగభూమి 40 కోట్లు, ఒరిస్సా 242.60 కోట్లు. పంజాబ్ 270.50 కోట్లు, రాజస్థాన్ 302.00 కోట్లు, తమిళనాడు 519.36 కోట్లు. ఉత్తర ప్రదేశ్ 965.00 కోట్లు, పశ్చిమ బెంగాల్ 322.50 కోట్లు.

కేంద్ర పాలిత ప్రాంతాలలో అండమాన్, నికోబార్ దీవులు 145 కోట్లు, చండీఘర్ 7.75 కోట్లు, దాద్రానగర్ హవేలి 2.30 కోట్లు, ఢిల్లీ 162.65 కోట్లు, గోవా, దామన్, దియ్యూ 39.50 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్ 101.40 కోట్లు, లక్కదీవి, అమినీ, మికోయా దీవులు 2.00 కోట్లు, మణిపూర్ 30.25 కోట్లు, నీఫా 17.90 కోట్లు, పుదుచ్చేరి 12.50 కోట్లు, త్రిపుర 34.66 కోట్లు.

శ్రీ టి. ఎన్. కౌల్

మద్రాసు, మార్చి 22— ఇండియా విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, సంయుక్త కార్యదర్శి శ్రీ నరేంద్రసింగ్ నేటి ఉదయం ఆసియన్ ఆఫీస రాజ్యాల సమావేశంలో వార్సానగరానికి కొలంబో వెళుతూ బొంబాయి నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

నేపాల్ ప్రతినిధి శ్రీ శ్రేష్ఠ రాణా కూడా విమానంలో సింహళం వెళుతున్నారు.

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ

యాహ్యాఖాన్ ప్రభుత్వం కృషికి టాస్ ప్రశంస

మాస్కో, మార్చి 22— పాకిస్తాన్‌లో ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయడానికి, అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడానికి పాకిస్తాన్‌లో యాహ్యాఖాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని సోవియెట్ ప్రభుత్వం ప్రశంసించింది.

పాకిస్తాన్ రిపబ్లిక్ వార్షికోత్సవం రేపు జరగనున్న దృష్ట్యా సోవియెట్ వార్తాసంస్థ టాస్ సర్క్యులేట్ చేసిన ప్రకటనలో ఈ ప్రశంసావాక్యాలు వున్నాయి.

పెక్కు మాసాలుగా పాకిస్తాన్‌ను గురించి సోవియెట్ యూనియన్ ఎట్టి ప్రశంస చేయలేదు.

గుత్త రోగాలను విచారించడానికి కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకరించడం చూడడానికి యాహ్యాఖాన్ ప్రభుత్వం కొన్ని చర్యలు గైకొన్నదని సోవియెట్ వార్తా సంస్థ టాస్ ప్రశంసించింది.

పాలస్తీనా విమోచన సంస్థ ప్రతినిధివర్గం పీకింగ్‌రాక

పీకింగ్, మార్చి 22— పాలస్తీనా విమోచనోద్యమం ప్రతినిధివర్గం ఒకటి ఇక్కడకు ప్రత్యేక విమానంలో వచ్చినట్టు నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఆ ప్రతినిధి వర్గానికి చైనా సాయుధ సిబ్బంది ఉపప్రధానాధికారి, ఉప ప్రధాని అయిన సేన్‌విన్ స్వాగతం చెప్పారు.

సిహనౌక్‌కు కంబోడియా కొత్త ప్రభుత్వం హెచ్చరిక

అధికారంలోకి రావడానికి ఎట్టి యత్నం జరిగినా అణచివేయగలమని స్పష్టీకరణ

పాతమంత్రి వర్గంలోని ఇద్దరు సభ్యుల తొలగింపు

వాంఫెన్, మార్చి 22—

కంబోడియా మంత్రివర్గంలో ప్రిన్స్ సిహనౌక్ అనుకూలురైన ఇద్దరు మంత్రులను ప్రధాని జనరల్ లాన్‌నాల్ తొలగించారు. ప్రస్తుతం పీకింగ్‌లో వున్న నరోదమ్ సిహనౌక్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నించిన పక్షంలో ఆ ప్రయత్నాన్ని సైన్యం అణచివేయగలదని ప్రధాని హెచ్చరించారు.

సిహనౌక్ బంధువు నరోదమ్ పురిసారాను విదేశాంగ మంత్రి పదవి నుంచి తొలగించి, ఆ పదవిలో వ్యాయశాఖ మంత్రిని ఎమ్. పాంచువ్‌ను నియమించారు. సిహనౌక్ ప్రభుత్వంలో భద్రత శాఖ ప్రధానాధికారిగా పనిచేసిన కార్‌ఫుచ్‌ని కూడా పదవినుంచి తొలగించారు.

ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ తిరిగి అధికారంలోకి రావడానికి ఎట్టి ప్రయత్నం చేసినా దాన్ని విద్రోహ దుర్యగా ఎరిగణించి సైన్యం వెంటనే అణచివేయగలదని పెక్కు దేశాలలోని తమ రాయబార కార్యాలయాలకు కొత్త విదేశాంగ మంత్రి టెలిగ్రాంలు పంపారు.

ఇటువంటి టెలిగ్రాం పీకింగ్‌లోని కంబోడియా దౌత్య కార్యాలయానికి కూడా పంపారు. సిహనౌక్ ప్రస్తుతం అక్కడి చైనా అగ్ర నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి విజ్ఞప్తి

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సభ్యులను పంపవలసిందిగా జెనీవా సదస్సు సహాధ్యక్షులు బ్రిటిష్, సోవియెట్ యూనియన్‌లను కంబోడియా కొత్త ప్రభుత్వం కోరింది.

"జపాన్‌లో రాజకీయ ఆశ్రయం కోరే ఉద్దేశం లేదు"

హాంగ్‌కాంగ్‌లో కాని జపాన్‌లోకాని తనకు ఆశ్రయం కోరే ఉద్దేశం లేదని సిహనౌక్ ఇంధువు నరోదమ్ పురిసారాను విదేశాంగ మంత్రి పదవి నుంచి తొలగించి, ఆ పదవిలో వ్యాయశాఖ మంత్రిని ఎమ్. పాంచువ్‌ను నియమించారు. సిహనౌక్ ప్రభుత్వంలో భద్రత శాఖ ప్రధానాధికారిగా పనిచేసిన కార్‌ఫుచ్‌ని కూడా పదవినుంచి తొలగించారు.

ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ తిరిగి అధికారంలోకి రావడానికి ఎట్టి ప్రయత్నం చేసినా దాన్ని విద్రోహ దుర్యగా ఎరిగణించి సైన్యం వెంటనే అణచివేయగలదని పెక్కు దేశాలలోని తమ రాయబార కార్యాలయాలకు కొత్త విదేశాంగ మంత్రి టెలిగ్రాంలు పంపారు.

ఇటువంటి టెలిగ్రాం పీకింగ్‌లోని కంబోడియా దౌత్య కార్యాలయానికి కూడా పంపారు. సిహనౌక్ ప్రస్తుతం అక్కడి చైనా అగ్ర నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

అమెరికా కుట్ర: హానోయ్ ఆరోపణ

హాంకాంగ్, మార్చి 22- కంబోడియాలో సైనిక తిరుగుబాటుకు అమెరికా కుట్ర జరిపినదని హానోయ్ రేడియో నిన్న ఆరోపించింది.

వియత్నాంగ్ గెరిల్లాలతో పోరాడడానికి కంబోడియా సహాయం పొందే కిమిత్తమే అమెరికా ఈ కుట్ర జరిపినట్టు హానోయ్ రేడియో ఆరోపించింది.

కంబోడియా తాటస్థ్యం: ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 22 కంబోడియా తాటస్థ్యాన్ని ఇక ముందుకూడా అమెరికా గౌరవించగలదని, ఉత్తర వియత్నాం కూడా గౌరవించగలదని తాము ఆశిస్తున్నామని ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కంబోడియాలో ఇటీవల జరిగిన పరిణామాలను గురించి వివరించడం ఇప్పటికి కష్టమేనని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళిక పెట్టుబడి

జాతీయాభివృద్ధి మండలి ఆమోదించిన చతుర్థ ప్రణాళికలో ఎడ్లిక్, ప్రయివేట్ రంగాల పెట్టుబడుల వివరాలు ఇవి:

	(రూపాయలు కోట్లలో)		
	ప్రణాళిక ముసాయిదా	సవరించిన ప్రణాళిక	ప్రణాళికలో మార్పు
ఎ. పబ్లిక్‌రంగం			
(1) కేంద్రం...	7334	8871	+937
(2) రాష్ట్రాలు...	6066	6606	+540
(3) కేంద్రపాలిత ప్రాంతాలు	398	425	+27
మొత్తం	14398	15902	+1504
(బి) ప్రయివేట్‌రంగం	10000	8980	—1020
మొత్తం	24398	24882	+484

తరుగు రాష్ట్రాలకు ప్రత్యేకపు సర్దుబాట్లు

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22—

తరుగు రాష్ట్రాలకు ప్రత్యేక సర్దుబాట్లు కల్పించే విషయంలో ప్లానింగ్ కమిషన్ నిర్ణయాన్ని గురించి ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ నేడు ముఖ్యమంత్రులకు సమగ్రంగా వివరించారు.

అట్టి సహాయం కల్పించడంలో కేంద్రం నిర్ణయాన్ని గురించి నిన్న ముఖ్యమంత్రులు పెక్కు సందేహాలు వ్యక్తం చేశారు.

తొమ్మిదిరాష్ట్రాలలో పనిగావస్తున్న తారమాలు ప్రతిపాదికగా కొనసాగడానికి అనుమతించిన పక్షంలో ప్రణాళికా కృషి మొత్తంగా కుంటుపడగలదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు ప్లానింగ్ కమిషన్ హెచ్చరించినట్టు గాడ్గిల్ చెప్పారు

రాష్ట్రాలు పెట్టే ఎక్కువ ఓవర్ డ్రాఫ్టులు తీసుకోనడంవల్ల ఏర్పడిన తారతమ్యాలను భర్తీచేయడానికి ఆర్థికపరమైన సర్దుబాట్లు చేయగలమని ఆయన చెప్పారు.

ఈ సమస్యను వసర్వర చర్చలద్వారా క్రమబద్ధం చేయడానికి కృషి చేయగలమని ఆయన అన్నారు.

ఈవర్య రాష్ట్రాలు మరింత లోటుకావడానికి తోడ్పడగలదని రాష్ట్రాలు భయపడ వలసిన అవసరంలేదని శ్రీ గాడ్గిల్ ఉద్ఘాటించారు.

వస్త్రాలు, పొగాకు, చక్కెరలపై అమ్మకంపన్ను విధించే అధికారాన్ని రాష్ట్రాలకు బదిలీ చేయాలన్న సూచన గురించి ప్రస్తావిస్తూ ఈ సమస్యను జాతీయాభివృద్ధిమండలి ఉపసంఘం తిరిగి చర్చలుజరపు గలదని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్నటి సమావేశంలో చేసిన ఈ సూచనను పెక్కుమంది ప్రతినిధులు బలపరచారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ గాడ్గిల్ ప్రణాళికలోని పెక్కు అంశాల గురించి జాతీయాభివృద్ధిమండలి ఉపసంఘం ముమ్మందు ఉంచగా చర్చలు సాగించే అవకాశాన్ని కల్పించగలమని హామీనిచ్చారు.

ప్రాంతీయ అసమానతల గురించి ప్రస్తావిస్తూ జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం ఈ సమస్యను ప్రత్యేకపక్షపు సమీక్షిస్తూ వుండగలదని శ్రీ గాడ్గిల్ హామీ నిచ్చారు. ఫైనాన్సు, రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులగురించి ప్లానింగ్ కమిషన్ ఈ సమావేశాలు తరచు సిద్ధపడికలను అందజేయగలదని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, మార్చి 22— తన హత్యకు పన్నిన కుట్రను విఫలంచేసినట్టు తెలుసుకున్న తరువాతకూడా కేంద్రంతో స్నేహసంబంధాలను కొనసాగించడం అనుచితమా అని తమ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పేర్కొన్నారు.

ఆంధ్ర జిల్లాలలో డ్రెయినేజి సెస్సు వసూళ్ళు

నిలుపు చేయాలని ప్రభుత్వానికి యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 22—

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో డ్రెయినేజి సెస్సు వసూళ్లు నిలిపివేయవలసిందిగా ఆంధ్ర యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడిక్కడ సమావేశమై ఈ మేరకు తీర్మానం చేసిన నోటీసులను ఉపసంహరించాలని బలవంతపు అభ్యర్థిస్తూ తీర్మానించింది.

సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ నాదెళ్ల రాజమోహనరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర జిల్లాల నుంచి ఒప్పందంపై కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఒక వర్గానికి ప్రయోజనం చేకూర్చే విధంగా వ్యవహరించడం దారుణంగా వున్నదని ఈ కమిటీ పేర్కొన్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వ్యవహరిస్తున్న తీరు అక్రమమైనదని, రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను, అత్తి హక్కును రక్షించాలని ఈ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో యువజనుల దార్యతను వివరిస్తూ, యువజన కాంగ్రెస్ సందేశాన్ని వ్యాప్తిచేయాలని కోరింది.

పశ్చిమ గోదావరిజిల్లాలో తుఫానువల్లనిచేత నష్టం జరిగిన రైతులకు సబ్సిడీ ఇవ్వాలని. 1956 పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం తెలంగాణావారికి నాయకత్వాన్ని ఇవ్వాలని ఈ కమిటీ మరొకసారి అభ్యర్థిస్తున్నది చేసింది.

దేశంలోని రాజకీయ అస్థిరత, ఎన్నికలపాటు విడి విడిగా జరుపుకోవడం గురించి ఈ సందర్భంగా ప్రసంగించిన వారిలో శ్రీయుతులు మెహిందీర్, కె. రాజుబాబు, బి. సుబ్బారెడ్డి, జి. కోటయ్య, ఎస్. బుచ్చారెడ్డి, జి. అప్పారావు, వి. వెంకటరెడ్డి, వి. వెంకటనాయుడు, ఎస్. సుబ్బారావు, రామకృష్ణారెడ్డి, ఎస్. ఓ. చౌదరి, కార్యదర్శులు శ్రీ జి. సత్యనారాయణ, శ్రీ ఎం. ఆర్. కె చౌదరి బ్రదర్సులు వున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామచంద్ర రావు సంధాన సమర్పణ చేశారు.

హాట్ ప్రూఫ్ యంత్రం

రష్యన్ రాత్రక్షుల పరిశోధన

న్యూఢిల్లీ, మార్చి 22— వేడిగా వేడి చల్లగా తట్టుకోగలిగిన ఒక ఎలక్ట్రిక్ మోటారును సోవియెట్ శాస్త్రవేత్తలు కనిపెట్టారు.

ఈ మోటార్ ఆపరేటింగ్ వెంటనే గ్రేడ్ డిగ్రీల వేడి కలిగిన పరిస్థితులలో మెసలవలసిన పనులకు మామూలుగానే పనిచేస్తుంది.

ఏబుస్సా ఎలక్ట్రిక్ అని రష్యాలో పేరు చెందిన, తిరిగి మైనస్ నూట డిగ్రీల సెంటిగ్రేడ్‌ను చల్లబరచబడిన ఈ మోటార్ అయిదేళ్ల గడువు వాటు పరీక్షకు తట్టుకొని నిలబడింది.

రష్యా సూపర్‌డూప్ ఫ్యాక్టరీలలోను, అనేక పెద్దపెద్ద కేంద్రాలలోను దీనివల్ల మెరుగు ఉపయోగాలు జరగగలవని సోవియెట్ వార్తాసంస్థ "టాస్" వెల్లడించింది.

జార్స్ మైదానంలో నైరుతిదిశగా పాథెట్ లావోసేనల పురోగమనం

లండన్, మార్చి 22—

లావోస్ అంతర్యుద్ధంలో రాజరిక ప్రభుత్వం తరపున పోరాడుతున్న పెక్కుమంది థాయిలెండ్ సైనికులు మరణించినట్టు కమ్యూనిస్టు పాథెట్‌లావో వర్గాలవారు నిన్న చెప్పారు.

జార్స్ మైదానంలో నైరుతి దిశగా పాథెట్‌లావో సేనలు పురోగమిస్తున్నట్టు బి.బి.సి. నేడు వెల్లడించింది.

లావోస్‌లోకి థాయిలెండ్ సైనికులు పరిమిత సంఖ్యలో హఠాత్తుగా అమెరికా ప్రమేయం ఎరిగినదని నిన్న ప్రకటించినతర్వాత పాథెట్ లావో వర్గాలవారు ఈ ప్రకటన చేశారు.

అయితే, అమెరికా ప్రభుత్వం ప్రకటించిన సమయంలోనే వియన్‌టియన్, బ్యాంకాక్‌లలో అధికారులు లావోస్‌లో థాయి సైనికులు ఎవరూ లేరని ప్రకటించారు. అయితే, కొంతమంది సైనిక సలహాదార్లను మాత్రం లావోస్ పంపినట్టు బ్యాంకాక్ సైనికోద్యోగులు తెలియజేశారు.

లావోస్‌లో థాయిలెండ్ సైనికులు కలరని అమెరికా, ఉత్తర వియత్నాంలు బోగస్ ప్రకటించినప్పటికి కూడా థాయిలెండ్ ఈ విధంగానే ప్రకటించింది.

కామ్‌బాంగ్ చట్టుప్రక్కల జరిగిన పోరాటంలో థాయి సైనికులు మరణించినట్టు పాథెట్‌లావో రేడియో ప్రకటించింది.

పాథ్‌లావోసేనల పురోగమనం

జార్స్ మైదానంలో పాథెట్‌లావో సేనలు పురోగమిస్తున్నవని పాథెట్ లావో వార్తా సంస్థ ప్రకటించింది.

తమ సేనలు లాంగ్‌చెంగ్ ప్రాంతంలో శత్రుసేనలను చుట్టుముట్టినవని, మరొక పట్టణానికికూడా ప్రమాదం ఏర్పడినదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లావోస్ రాజరిక సేనలకు మద్దతుగా రెండు పటాలాల థాయి సేనలు లాంగ్‌చెంగ్ చేరినట్టు వచ్చిన వార్తలను విమన్‌టియన్ అధికారులు ఖండించారు.

వాకిస్తాన్‌ను సైనిక స్థావరంగాచేయడానికి అమెరికా కుట్ర

ఇమాన్ ఇస్లామ్ నాయుని ఆరోపణ

కరాచీ, మార్చి 22— అమెరికా గూఢచారి సంస్థ పాకిస్తాన్‌ను కమ్యూనిస్టు వ్యతిరేకంగా అమెరికా స్థావరం చేయడానికి ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్ మిత్రవారి జమాతి ఇస్లామ్ నాయుడు అబ్దుల్ ఖయిమ్ ఆరోపించారు.

తూర్పు పాకిస్తాన్‌ను మరొక వియత్నాంగా మార్చడానికి అమెరికా సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలను పాకిస్తాన్ ప్రజలు అడ్డుకోవాలని ఆయన స్పష్టంచేశారు.

అమెరికా దౌత్య కార్యాలయం నిర్బంధిత అల్పసంఖ్యాకులైన కార్యకర్తలను వారాలలో వారాంటున్నారని. అట్టి ఒప్పందం స్పష్టపరిచే దాకా ఎటువంటి చర్చలు సంధి పరంగా జరగవని ఆయన హెచ్చరించారు.

పాకిస్తాన్ ప్రాభవం చేయడానికి ఇక్కడి రాయబార ఏజెంట్లను అమెరికా ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు.

ఈజిప్టుకు సోవియెట్ రాకెట్ల సరఫరా

మాస్కో, మార్చి 22 — ఈజిప్టు సోవియెట్ యూనియన్ కొత్తగా రాకెట్లను సరఫరా చేస్తే ఇజ్రాయెల్ మిన్నులంటి జరిపిన రక్షణ మంత్రి మోషేదయాన్ ఛస్తుగా చేశారు.

ఆయన మొన్న రాత్రి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రెంచి మిరేజ్ విమానాలను కూల్చివేయడానికి ఈ జిప్టు రష్యా రాకెట్లను సరఫరా చేస్తున్నట్టు వచ్చిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ, ఇది తమను ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు.

ఈజిప్టులో రాకెట్ స్థావరాలను నిర్మించుకొన్నట్లయితే ఇజ్రాయెల్‌కు ప్రమాదకారి కాగలదని ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్‌తో సహా ఎనిమిది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం

న్యూఢిల్లీ, మార్చి 22— నాల్గవ ఎందవర్ష ప్రణాళికాకాలంలో కేంద్రం రాష్ట్రాలకు ప్రణాళిక క్రింద యిచ్చేటు 3500 కోట్లు పెట్టుబడి సహాయంతో పాటు, రుణాల రూపంలో అదనంగా ప్రత్యేక సహాయాన్ని రాష్ట్రాలకు కేంద్రం అందజేయడానికి నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

ఈ ప్రత్యేక సహాయం ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మైసూర్, కేరళ, రాజస్థాన్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, అస్సాంలకు ఇస్తారు జమ్మూ జమ్మూ-కాశ్మీర్‌కు కూడా ఈ సహాయం అందవచ్చు.

ఈరోజు జాతీయాభివృద్ధి మండలి తుది సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఒక ప్రకటనచేస్తూ, ఈ సహాయం గ్రాంట్ల రూపంలోగాక ఋణాల రూపంలో ఇస్తామన్నారు. రాష్ట్రాలు బకాయిలను వెంటనే చెల్లించనక్కర లేకుండా దీర్ఘకాల వాయిదాల మీద ఈ ఋణాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

సంపన్న దేశాలు, బరుగు దేశాలకు సహాయపడాలన్న అంతర్జాతీయ సూత్రం ఆధారంగానే మెరుగ్గా వున్న రాష్ట్రాలు తమ స్వంత వనర్లనుంచే ఎక్కువ విధులు సేకరించుకోవాలని, తరుగు రాష్ట్రాలకు కేంద్రం నుంచి కొంత ఎక్కువ సహాయం అందవలసివుంటుందని అమె చెప్పారు.

1970 మార్చి 23 సోమవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణ పూర్ణిమ
పూర్ణిమ: ఉ॥ 7–22 ఉత్తర: ఉ॥ 10–03
వర్జ్యం: రా॥ 7–05 నుంచి 8–47 వరకు

* * *

1970 మార్చి 24 మంగళవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణ బ॥ పాడ్యమి
పాడ్యమి: ఉ॥ 8–23 హస్త: ఉ॥ 11–44
వర్జ్యం: రా॥ 8–07 నుంచి 9–47 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

కేంద్రం, రాష్ట్రాలు

జాతీయాభివృద్ధిమండలి సమావేశాలు నిస్సారమైన తతంగంగా జరిగిపోవడం ఒక పరిపాటి. ఎప్పుడు సమావేశం జరిగినా అవే ఉపన్యాసాలు, అవే ఫిర్యాదులు, అవే విమర్శలు. మార్పు కనబడదు.

ప్రతి సమావేశంలోను ఏవో నిర్ణయాలు జరుగుతాయి. ఒక్కొక్క సారి ఏ నిర్ణయం జరగకుండా సమావేశాలు వాయిదాపడతాయి. ఏవైనా నిర్ణయాలు జరిగితే, అవి ఎంతవరకు అమలుజరిగా యనే విషయం సమీక్షకు రాదు. తిరిగి అవే నిర్ణయాలను, సూత్రాలను, విమర్శలను పునరుద్ఘాటించడం జరుగుతుంది.

రాష్ట్రాలు తమ వనరులను పెంచుకోవాలని, కేంద్రంపై అధికంగా ఆధారపడరాదని, రాష్ట్రాలు తమ ప్రాంతీయ ప్రయోజనాలకంటె దేశ ప్రయోజనాలను మొత్తంగా దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని ప్రధాని ఉపన్యాసం చేస్తారు. ఆ ఉపన్యాస ప్రభావం రాష్ట్రాలపై, వాటి ముఖ్యమంత్రులపై ఏమీ పడదు. వారు తమ ధోరణిలో ప్రసంగాలు చేస్తారు.

ఏవో కొన్ని తప్ప, అధికభాగం రాష్ట్రాలు తమకు ప్రణాళికల విషయంలో, కేంద్రం సహాయం విషయంలో న్యాయం జరగడం లేదన్న ఫిర్యాదును తిరిగి తిరిగి చేస్తూవుంటాయి. ఇన్ని ప్రణాళికలు ఇన్ని వేల కోట్ల పెట్టుబడులతో అమలుజరిగినా ప్రాంతీయమైన అసమానతలు ఎక్కడి వక్కడే మిగిలిపోయాయి. కొన్ని రాష్ట్రాలు గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుండగా మరికొన్ని ఇంకా వెనుకబడే వుంటున్నాయి. అభివృద్ధి అయిన రాష్ట్రాలకు కాని రాష్ట్రాలకు మధ్య అఖాతం పెరుగుతున్నది. వెనుకబడిన రాష్ట్రాలు తమ వెనుకబాటుకు బాధ్యత కేంద్రానిదేనని నిందిస్తాయి.

నాల్గవ ప్రణాళికకు 24,882 కోట్ల మొత్తం పెట్టుబడిని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది చాలా పెద్ద మొత్తం. ఇంత పెట్టుబడిని ఏ విధంగా సమకూర్చడం, ప్రజలపై అది ఎంత భారాన్ని మోపుతుంది అనేది వేరే విషయం. ప్రభుత్వ రంగం పెటుబడిని 14,398 కోట్ల నుంచి 15,902 కోట్లకు పెంచారు. ఇందులో కేంద్రం వాటా 8,871 కోట్లు కాగా, రాష్ట్రాల వాటా 6,606 కోట్లు. కేంద్రపాలిత ప్రాంతాల వాటా 425 కోట్లు. ఇంత భారీ మొత్తాలను నిర్ణయించినా ఏ రాష్ట్రం తనకు నిర్దేశించిన పెట్టుబడితో సంతృప్తిచెందినట్టు కనిపించడం లేదు. పెక్కు రాష్ట్రాలు వనరులను మించి, తాహతునుమించి పెట్టుబడులతో ప్రణాళికలను తయారుచేసుకున్నాయి. వాటికి తగినట్టుగా కేంద్రం సహాయాన్ని కోరుతున్నాయి. కేంద్రం ఇందుకు అంగీకరించక అదనపు వనరులను సమకూర్చుకుంటేనే రాష్ట్ర ప్రణాళికల పెట్టుబడులను పెంచడానికి వీలు కలుగుతుందని చెబుతున్నది. రాష్ట్రాలు అదనపు వనరుల సేకరణకు ఏమాత్రం పూనుకోవడం లేదు. ఈ ఘర్షణ ప్రతిసారి జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ఆనువాయితీ అవుతున్నది.

రాష్ట్రాలు తమ ప్రణాళికలకు, ప్రణాళికేతర వ్యయానికి కేంద్రంపై ఆధారపడుతున్నాయి. మొత్తం వ్యయంలో నూటికి 60 వంతులు కేంద్రం నుంచే వస్తున్నది. 1951 లో రాష్ట్రాలు కేంద్రానికి ఇవ్వవలిసిన ఋణాలు 196 కోట్లు వుండగా, ఇప్పుడు 5,800 కోట్లు వున్నాయి. కేంద్రం చేస్తున్న సహాయంలో చాలవరకు ఋణాల తిరిగి చెల్లింపులకే పోతున్నది. ఇందువల్ల చెల్లింపులను రీ షెడ్యూల్ చేయాలన్న కోర్కె బయలుదేరుతున్నది. వెనుకబడిన రాష్ట్రాలకు ఋణాల చెల్లింపులను రీ షెడ్యూల్‌చేస్తే అభివృద్ధి అయిన రాష్ట్రాలకు కోపం వస్తున్నది. అభివృద్ధి సాధించినందుకు ఇది తమకు శిక్ష అని అవి ప్రశ్నిస్తున్నాయి.

కేంద్రం రాష్ట్రాలకు సహాయం చేయవలసి రావడానికి, ప్రతిదానికి రాష్ట్రాలు కేంద్రంవైపు చూడవలసి రావడానికి కారణం ఆర్థికమైన అధికారాలు అధికంగా కేంద్రానికి దఖలుపడి వుండడమే. ఈ అధికారాలను వికేంద్రీకరించాలని, ప్రణాళికలను రూపొందించుకునే అధికారాన్ని కూడా తమకే దఖలు పరచాలని పెద్ద రాష్ట్ర ప్రభుత్వాలు వాత్తిడి తెస్తున్నాయి. అభివృద్ధి అయిన తమిళనాడు వంటి రాష్ట్రాలే కాక, వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ వంటివి కూడా ఇట్టి కోర్కెను వెల్లడిస్తున్నాయి. కాని, దీనికి కేంద్రం నిరాకరిస్తున్నది. ఒకవేళ రాజ్యాంగాన్ని సవరించి ఆర్థికాధికారాలను వికేంద్రీకరించినా దానివల్ల వెనుకబడిన రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందా, వనరుల సమీకరణలో అవి అభివృద్ధిచెందిన రాష్ట్రాలతో పోటీపడగలవా, అసమానతలు తొలగిపోగలవా అన్నది ప్రశ్న.

ఇంతకంటె, రాష్ట్రాలు పున్నంతలో తమ వనరులను తామే అభివృద్ధిచేసుకొనడం, కొత్త వనరులకు అవకాశాలను అన్వేషించడం మంచిది కాదా? వనరులకు తగినట్టుగానే ప్రణాళికా వ్యయాన్ని, ప్రణాళికేతర వ్యయాన్ని పరిమితం చేయడం. ఇప్పటివరకు చేసిన పెట్టుబడులపై ఇతోధికాదాయాన్ని సంపాదించడానికి కృషిచేయడం అవసరం కాదా?

అమెరికా ఏజెంట్లతో మార్క్సిస్టుల కుట్ర

కేరళ రెవిన్యూ మంత్రి శ్రీ జాకబ్ ఆరోపణ

కొట్టాయం, మార్చి 22 — కేరళలో అచ్యుతమీనన్ ప్రభుత్వాన్ని కూల్చడానికి మార్క్సిస్టుపార్టీ వాయకత్వం కొంతమంది అమెరికన్ ఏజెంట్లతో కుట్ర చేసిందని కేరళ రెవిన్యూ మంత్రి శ్రీ కె. టి. జాకబ్ మొన్న ఆరోపించారు.

ఈ కుట్రను గురించి కేరళ ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించినదని, దాని ఫలితాలను తగు సమయంలో వెల్లడించగలమని ఆయన పత్రికలవారితో చెప్పారు.

ప్రభుత్వం అభివృద్ధికర చర్యలు అవలంబిస్తున్న కారణంగా అభివృద్ధి విరోధులు, గుత్త పెట్టుబడిదారులు మార్క్సిస్టులతో చేతులు కలిపారని జాకబ్ అన్నారు.

"ప్రస్తుత ప్రభుత్వం పతనం కాదు"

అసెంబ్లీలో అచ్యుతమీనన్ ప్రభుత్వం పడిపోయే ప్రశ్న లేదని శ్రీ జాకబ్ చెప్పారు.

ప్రతిపక్షంలో చేరగలరని ప్రకటించిన ఇండిపెండెంట్ల వర్గాన్ని ఒలవరచగలరని ఆయన చెప్పారు.

పోటీ లేకుండా తమిళనాడు కౌన్సిల్‌కు ఏడుగురి ఎన్నిక

మద్రాసు, మార్చి 22 — రాష్ట్ర శాసన మండలికి ఏడుగురు సభ్యులు పోటీ లేకుండా ఎన్నికైనట్లు రాజ్యసభ, రాష్ట్ర ఎగువసభ ద్వైవార్షిక ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ టి. డి నటరాజన్ నిన్న ప్రకటించారు: వీరిలో నలుగురు డి.ఎం.కె. సభ్యులు. మిగిలినవారు పి.ఎస్.పి: ప్రతిపక్ష కాంగ్రెసు, స్వతంత్రులకు చెందినవారు.

మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే డి.ఎం.కె. సభ్యులొకరు పోటీ నుంచి విరమించుకున్నారు.

తమిళనాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్యసభ ఆరు స్థానాలకు జరిగే పోటీలో అభ్యర్థులెవరు విరమించుకోలేదు. ముగ్గురు డి. ఎం. కె. సభ్యులు, అధికార కాంగ్రెస్, స్వతంత్ర, ముస్లింలీగ్ నుంచి ఒక్కొక్కడు మొత్తం ఏడుగురు పోటీ చేస్తున్నారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధికార కాంగ్రెస్ అభ్యర్థి.

ఉభయ జర్మనీల సంబంధాలపై బ్రాంట్ ఆశాభావం

బాన్, మార్చి 22— తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి విల్లీ స్టాఫ్‌తో తాను మొన్న ఎర్ఫర్ట్‌లో సమావేశం జరిపినాటికన్నా నేడు తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య సంబంధాలు క్రమేపీ మెరుగయే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయని పశ్చిమజర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ మొన్న చెప్పారు.

బ్రాంట్, పశ్చిమజర్మనీ దిగువసభ "బుండ్‌స్టాగ్"లో మాట్లాడుతూ, తన సందర్శన సఫలమైనదీ, అవసరమైనదీ, ఉపయోగకరమూనని చెప్పారు.

జానపద కళలలో తోలుబొమ్మలాట స్థానం

తోలుబొమ్మలాటను ఛాయావర్మ చిత్ర నాటకమని కూడా అంటారు. ఇది భారతదేశపు అతి ప్రాచీన సంప్రదాయ జానపద కళాసంపద. తోలును అర్ధపారదర్శకము (Translucent)గా తయారు చేయుటలోను, రంగురంగుల ఛాయలను ప్రదర్శించుటలోను ఆంధ్ర కళాకారులు సుప్రసిద్ధులు. ఈనాడు ఆధునిక పరిశోధనల పరిధంగా, కేంద్ర చర్మ పరిశోధనాలయం–మద్రాసులో, తోలును పూర్ణ పారదర్శకము (Transparent) గా తయారు చేయుచున్నారు.

గ్రామీణ వినోదము–సాంస్కృతిక ప్రతిబింబము–చారిత్రక నిదర్శనము అయిన ఈ తోలుబొమ్మలాట రెండువేల సంవత్సరాలకు పూర్వమే భారతదేశంలో ప్రసిద్ధిలోవున్నట్టు చెప్పబడుతోంది. ఇది మానవకోటిని ఆకర్షించే మాయాజాలకూడిన దృశ్య వినోదము. వినోదంతోపాటు విజ్ఞానాన్ని, వార్తాప్రసారాలు, ఆకాశవాణి లేని రోజులలో వార్తాప్రసారాన్ని ప్రజలకు అందిచ్చిన ఈ బొమ్మలాట మానవుని అతి మేధావము.

పండితపామర జనరంజకమై, అపురూపమైన చీకటిగదిలో ప్రదర్శింపబడే ఈ తోలుబొమ్మలాట కళ తెలుగువారి ప్రాచీన కళాఖండాలలో మొట్టమొదటిదిగా పేరొంది, ఇండోనీషియా, కంబోడియా, పులేషియా, థాయ్‌లాండ్, బర్మా, లావోస్, సయాం, ఆఫ్రికా, గ్రీస్, మెసడోనియా, టికాంటైన్ ఎంపైర్, టర్కీ మొదలైన తూర్పు, పశ్చిమ దేశాలకు వ్యాపించినది. నేటి బొమ్మలాట వారి పూర్వీకులు కొందరు తూర్పు దేశాలకుపోయి దనకీర్తల నార్జించి తిరిగివచ్చారు. ఆనాటి అస్తిపాస్తులను నేటికిని వారి వంశీయులు అనుభవిస్తున్నారు. ఈ తోలుబొమ్మలాట తూర్పు దేశాలకు మన దేశమునుంచే వ్యాపించినదని చెప్పుటకు ప్రబల నిదర్శనము – మలేషియా, ఇండోనేషియా, కంబోడియా, థాయ్‌లాండ్ దేశాలలో యీనాటికిని వారు రామాయణ భారత గాథలతోనే తోలుబొమ్మలాటలను ప్రదర్శించుట.

ప్రపంచంలో బొమ్మలాట పుట్టుక స్థలం భారతదేశమని కొందరు, చైనా దేశమని కొందరు భావిస్తున్నారు. ఏమైనా బొమ్మలాట పుట్టుక స్థలం ఆసియా ఖండము. అదిమాత్రం నిజము. తోలుబొమ్మలాటలు ప్రాచీన ఎతి తూర్పు దేశంలోను చైనీయులు కూడా స్థానాన్ని ఏర్పరచుకొనియున్నారు. చైనా దేశమే బొమ్మలాటకు పుట్టుక స్థలమైనానుంచే తోలు బొమ్మలాటలు, చైనాకు ఎట్టిపి దేశాలైన మన తూర్పు దేశాలను వ్యాపించి యుండి వుంటే ఈ తూర్పు దేశాలవారు హిందూ దేశపు పరమపవిత్ర రామాయణగాథలు ఇప్పటికీ ప్రదర్శించే అవకాశం ఎలాగుంటుంది? అమెరికన్ కవులు వ్రాసిన "ది లివింగ్ స్టేజ్" ప్రకారం చైనీయులు 10 వ శతాబ్దంలో బంకీయుల రంగురంగుల ఛాయలను చూచి, తమ నలుపు తెలుపు ఛాయగల తోలుబొమ్మల ఛాయలను రంగురంగు ఛాయల్లోనికి అభివృద్ధి పరచుకున్నారని తెలియవస్తున్నది. పల్లవ, కాకతీయరాజులు యవ–ద్వీపాలు అనిగా ఇప్పటి ఇండోనీషియా దీవులను జయించినప్పుడు అక్కడకు తోలుబొమ్మలాట వ్యాపించినట్టు పండితులు అభిప్రాయపడుతున్నారు.

12 వ శతాబ్దినాటికి తోలుబొమ్మలాటలు మంచి ప్రచారంలోను, ప్రసిద్ధిలోను వున్నట్లు శ్రీ పాల్కురికి సోమనాథుని బసవపురాణము, పండితారాధ్య చరిత్రలనుబట్టి తెలుస్తోంది.

ప్రపంచంలో ఇంతవరకు ఏ దేశ చరిత్రలో చూచిన బొమ్మలాటకు ప్రోత్సాహకర్తలు గ్రామీణ ప్రజలు. కాని నేడు ఇతరదేశాలలో ఈ జానపద కళకు, కళాకారులకు ప్రోత్సాహము ముఖ్యంగా ముఖ్యమటణాలలోనే జరుగుచున్నది. కారణం ఈ సంప్రదాయ జానపదకళ, అభివృద్ధి పొందిన ఆధునిక సంస్కృతికి అనుగుణంగా, ఆధునిక రంగస్థల పరికర సహాయంతో అనువుగా అభివృద్ధి పొందించబడింది.

బొమ్మలాటలలో ముఖ్యమైన రకాలు నాలుగు 1. తాళ్ళ బొమ్మలాటలు (Marrionettes or String Puppets), 2. తొడుగు బొమ్మలాటలు (Glove Puppets) 3. కఱ్ఱబొమ్మలాటలు (Rod Puppets) 4. తోలు బొమ్మలాటలు (Coloured Shadow leather Puppets) వీటి వివరాలు తెలియకపోవడం వలన తోలు బొమ్మలు కాని మిగిలిన మూడు రకాల బొమ్మలాటలను కూడా ప్రజాదరణం తోలుబొమ్మలనే పిలుస్తోంది. తోలు బొమ్మలాటలలో తెలుపుతెరమీద వాటి రంగు రంగుల నీడలను మాత్రమే చూస్తారు. మిగిలిన బొమ్మలాటలలో బొమ్మలను బొమ్మలుగానే కదలడం చూస్తారు.

తోలుబొమ్మలాటలు తోలుతో తయారుచేయబడినవి కనుక వాటికి తోలుబొమ్మలని పేరు వచ్చింది. మిగిలిన రకాల బొమ్మలు కొయ్యతోను, గుడ్డతోను, కాగితంతోను తయారుచేయబడతాయి.

తోలు పలుచగా తయారు చేయబడుటంవలన దీనిప్రకాశతి తోలు నుంచి, తెరలో నుంచి రెండవ వైపుకు ప్రసారం అవుతుంది. అందువలన తోలు బొమ్మల నీడలు రంగు రంగులలో తెరకు రెండవ వైపు కనిపిస్తాయి.

కేంద్ర చర్మ పరిశోధనాలయంలో అనేకమంది స్త్రీలను బొమ్మలు తయారుచేయడంలో శిక్షణ ఇవ్వబడి, వారికి ఉపకార కల్పించబడి వారి చేత తయారుచేయించబడిన బొమ్మలు ఇతర దేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయి. మంచు మంచు ఈ ఆకర్షణీయమైన రంగస్థల కళ విదేశ మారకాన్ని సంపాదించే మంచి చేతివృత్తిగా రూపొందగలదని పెద్దలు భావిస్తున్నారు.

శ్రీ
ఎం. వి. రమణమూర్తి

ఈ పరిశోధనాలయంలో చర్మం తయారుచేయడంలోను బొమ్మలు తయారుచేయడంలోను, ప్రచురణ లివ్వడంలోను ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టి, అనుగుంటిపోయిన ఈ ప్రదర్శనలను తిరిగి ఆకర్షణీయమైన ప్రదర్శనలుగాను, అనువైన చేతివృత్తిగాను రూపొందించడానికి సకలవిధాల కృషిజరుగుతోంది.

తోలుమీద మొదట డ్రాయింగ్ గీయబడుతుంది. తల, మొండెము కలిసి ఒక భాగంగాను, చేతులు ఒక్కొక్కటి మూడు భాగాలుగాను, కాలు ఒకటి లేక, రెండు భాగాలుగాను చేసి మనిషి కీళ్ళ వద్ద మొండెమును కలుపుతారు. బొమ్మమీద రంధ్రాలు రకరకాలుగా చేస్తారు, దీనినే Punching work అంటారు. ఇది తోలుబొమ్మ తయారుచేయడంలో అతి ప్రాముఖ్యమైన భాగం. ఈ పని వానితనము వలన బొమ్మ రత్నాలు, తెంపులు ధరించినట్లు మంచి దిరిసు మేడమన్నట్టు తెరమీద నీడలలో బాగా కనిపిస్తుంది. రంగులు అద్దినీటిలో కలిపి వాడుతారు. బొమ్మను నడుమలో ఊతపట్ట కడతారు. అది తల నుంచి దుంటి క్రిందకు కొద్దిగా దిగుతుంది. అలా దిగిన చివరను ఎట్టుకొని బొమ్మలాట వాళ్ళు బొమ్మలను కదిలిస్తారు. పెదుబెత్తాలతో చేతులను కదిలిస్తారు.

తోలుబొమ్మలాటకు ఆంధ్రదేశము ప్రసిద్ధి. ఈ బొమ్మలాటలు ఆంధ్రలోనే కాక తమిళనాడు మైసూరు, కేరళ, ఒరిస్సాలలో కూడా వున్నాయి. ఆంధ్ర, మైసూర్, తమిళనాడులలో పట్టణ ఇంచుమించు ఒకేలా వుంటుంది. కేరళలో బొమ్మల నీడలు నలుపు, తెలుపు మాత్రమే. ఒరిస్సాలో కూడా బొమ్మల నీడ నలుపు,తెలుపు మాత్రమె. ఇక్కడ నీడలను మిగిలినవారికి విడ్లేకాక, దూరం నుంచి తెరమీదట వారు చెప్పబడుతుంది. చిన్న బొమ్మలు పెద్దగా కనిపిస్తాయి. ఇన్ని రాష్ట్రాలలో బొమ్మలాటగాండ్రు మరాఠీ దేశస్థులు. అందుచేత ఈ బొమ్మలాటలు మరాఠీ బొమ్మలాటలు అని చాలమంది అభిప్రాయపడుతుంటారు. ఈ మరాఠీజాతి వారు అనేక శతాబ్దాల క్రింతం ఆంధ్ర, మైసూర్, తమిళనాడు, కేరళ, ఒరిస్సా రాష్ట్రాలను వలసవచ్చి స్థిరపడి ఆయా రాష్ట్రాల భాషలు నేర్చుకొని ఆభాషలలోనే ప్రదర్శనలిస్తున్నారు, కాని మొదట ఈ కళ ఆంధ్రలోనే ప్రసిద్ధిగావుండేదని, ఆంధ్రులు మహారాష్ట్ర వలస వెళ్ళి ప్రదర్శనలిచ్చినట్లు, మహారాష్ట్రులు ఈ కళ నభ్యసించి ఆంధ్ర వలస వచ్చినట్లు. ఈరోజున ఆంధ్రలో ఈ కళ పూర్తిగా నశించినట్టు – అందుచేత ఎక్కడ చూచినా ఈ జాతివారే ప్రస్తుతం కనపడుతున్నట్టు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ విధంగా మొదట వచ్చిన వారు వివాసదారులుగా చేరుకున్న గ్రామాన్ని "బొమ్మలాట హల్లి" అని పిలుస్తారు. ఇది ఇప్పటికీ మైసూర్ ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలలో వున్నది. కాని, ఈ తోలుబొమ్మలాటలు వేసేవారు కేవలం మరాఠీ వారే అనుకోవడం పొరపాటు. అన్ని తరాలలోను ఆంధ్రులలో కొన్ని జాతులవారు ఈ మరాఠీ జాతివారికి ఆంధ్రలో పోటీకి వస్తూనే వున్నారు. కాని ఒక్క తేడావుంది, ఈ మరాఠీ జాతివారు ఈ ఆటలను ఇంతవరకు వంశపారంపర్యంగా అంటిపెట్టుకొనేవున్నారు. ఆంధ్రులుమాత్రం ఒకటి, రెండు తరాలవరకే ఒక బృందంవారు బొమ్మలాట లాడిస్తూ తదుపరి విరమించడం జరుగుతూవస్తుంది. తదుపరి ముఖ్యమైన విషయం ఈనాడు మరాఠీ దేశంలో తోలుబొమ్మలాటకు రూపుదేలు లేదు. ఎగా దానికి సంబంధించిన చరిత్ర జాడ మరాఠీ దేశంలో కానరాదు.

తూర్పు దేశాలకు విస్తరణ

తోలుబొమ్మలాట భారతదేశం నుంచి ముఖ్యంగా ఆంధ్రదేశం నుంచి తూర్పు దేశాలను వ్యాపించినట్టు అనేక నిదర్శనలున్నాయి. ఒక శతాబ్దానికి ముందు వరకు బొమ్మలాటవారు ఆయా దేశాలకు వెళ్ళి ప్రదర్శనలిచ్చి ధనకీర్తుల నార్జించి తిరిగి వస్తూండేవారు. అలాంటి ఆధారాలను అనుభవిస్తూ తమ పూర్వీకుల గొప్పతనాలను పట్టించుకొంటూ జీవిస్తున్న బొమ్మలాటగాండ్రు కొంతమంది తూర్పుగోదావరి జిల్లాలో వున్నవారు నాకు తెలుసు.

కంబోడియా, థాయ్‌లాండ్ బొమ్మలాటవారు తెరకు రెండువైపుల తిరుగుతూ బొమ్మలను ఆడిస్తారు. పైగా బొమ్మలు యుద్ధంచేస్తున్న సమయంలో ఆయా బొమ్మలను చేతులలో పట్టుకొని బొమ్మలాటగాండ్రే రంగస్థలంపై ఆయా పాత్రలను బదులు తామే కొట్టుకుంటారు. మనదేశపు తోలుబొమ్మలాటలలో హార్మోనియం (కుడికి మాత్రమే) ఉపయోగిస్తూ మృదంగం, తాళం మాత్రమే వాయిస్తారు. విదేశాలవారు వాద్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఆ వాద్యాలలో తరంగిణులకు ప్రాధాన్యత వుంది 'కాష్టతరంగిణి'లు రకరకాల "లోహ తరంగిణి"లు వాడుతారు. రకరకాల 'గాంగు'లు శబ్దాలకోసం వాడుతారు. వారందరు మనదేశపు రాగాలు అనగా శ్రీరాగం, శివరంజని, మాయామాలవగౌళ, మోహన్ మొదలైన రాగాలను వాయిస్తుంటారు. కాని, బాణీలో కొంచం తేడా వుంటుంది. కౌలాలంపూర్‌లో జరిగిన సదస్సులో అన్ని దేశాల తోలుబొమ్మలాటల వారు రామాయణాన్నే ప్రదర్శించారు. ఈ సదస్సుకు తోలుబొమ్మలాటలే కాక ఆయా దేశపు జానపద నృత్యాలు, జానపద సంగీతం, జానపద నాటకాలు వచ్చాయి. ఇండోనీషియావారు జానపద నృత్యాలలో రామాయణాన్ని ప్రదర్శించారు.

కొన్ని దేశాలవారు జానపద సంగీతాలలో రామాయణమునకు సంబంధించిన కీర్తనలు వాయించారు. ఇంతటి పదస్సును మిగతా దేశాలవారు కూడా చెయ్యాలని కుతూహల పడుతున్నారు. ఇండోనీషియావారు 1970 సంవత్సరంలో ఇలాంటి సదస్సును ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టువినికిడి. మలేసియావారు మూడు సంవత్సరాల కొకసారి ఇలాంటి సదస్సు, ఉత్సవం చెయ్యడానికి నిర్ణయించారు. అదేవిధంగా వివిధ దేశాల జానపద కళలకు సంబంధించిన తరగతులను నడుపడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. మన దేశంలో ఒక్కొక్క రాష్ట్రంలోను కొన్ని వందల జానపద కళలు వున్నాయి. ఇప్పటికే కొన్ని కళలు కొందరు కళాకారులతోనే నశించిపోయాయి. రూపురేఖలు లేకుండా, ఇప్పటికైనా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకొని మిగిలివున్న జానపద కళలను పరిరక్షించుకొనడానికి తగిన కట్టుదిట్టాలు చేయడం ఎంతైనా అవసరం. ఈ కళాకారులకు కూడా తగిన ప్రోత్సాహాన్ని అందించి కళలను, కళాకారులను పరిరక్షించుకొనడం ప్రభుత్వపు పని.

చంద్రమండలం వయస్సు ఎంత?

శ్రీ
చార్లెస్ స్కాత్

లావా పదార్థంతో ఈ లోయ లోపలిభాగం నిండి వున్నది.

చంద్ర సృష్టి జరిగినవెంటనే ఈ బేసిన్ ఏర్పడిందనడానికి నిమ్నకమైన ఆధారాలు వున్నాయి. ఒక బ్రహ్మాండమైన ఉల్క వచ్చి పడడంతో నూరు కిలోమీటర్ల లోతున లోయ ఏర్పడిందని, ఈ ఉల్కాపాతంవల్ల చెదిరిన రాళ్ళు దీని అంచుకు 750 కిలోమీటర్ల దూరంవరకు పడ్డాయనీ అంటున్నారు.

ఇల్లా ఎగిరి పడిన ఎదార్థంలో కొంత భాగాన్ని శాస్త్రజ్ఞులు "ఎజెక్టా బ్లాంకెట్" అని పేరు పెట్టారు. ఇది ఈ క్రేటర్ దక్షిణంగా దాలాదూరంలో ఎడింది. అలా ఎడిన ఎదార్థాన్నే ప్రామారో శిఖరం అంటున్నారు. అపోలో–13 వ్యోమగాములు దిగవున్నది ఈ ప్రామారో ప్రాంతంలోనే.

కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన రేడియో కార్బన్ డేటింగు నిపుణుడు డాక్టర్ లియోన్ సిల్వర్ అపోలో– 11, 12 యాత్రలలో చంద్రుని పల్లపు ప్రాంతాలనుంచి తెచ్చిన నమూనాల వయసు సౌర కుటుంబపు వయసు గురించి ఇటీవలి వరకు అనుకుంటూ ఉండిన దానికి దాపులో ఉన్నట్టు తెలుస్తున్నది అన్నారు. అయితే, ప్రామారో లోయ నమూనా అనుకొంటున్న దానికంటె 50 కోట్లుమొదలు 100 కోట్ల సంవత్సరాలు అధికంగా వయసుగల ఎదార్థాలు ఉండగలవనుకొంటున్నారు. అదే నిజమైనట్టయితే సౌరకుటుంబం వయసుగురించి ఇప్పటి సిద్ధాంతాలను ఇంకా సవరించుకోవలసి రావచ్చు.

ప్రామారోలో దాలా లోతుల్లో బహుశా 100 కిలోమీటర్ల లోతులో పదార్థం దొరకవచ్చు.

అయితే, కాలం గడిచేకొలది, మొదటిప్రామారో పదార్థం తదనంతరపు పదార్థంతో కలిసిపోయి ఇప్పటి చంద్రోపరితలం స్వరూపం ఏర్పడింది. దుమ్ము, దూళి, రాయి రప్పలతోనిండిన ఈ చంద్రోపరితలపు పొర, చంద్రునిపై తదుపరి సంభవించిన జియాలజిక్ పరిణామాల ఫలితం. దీన్ని శాస్త్రజ్ఞులు రెగోలిత్ అంటున్నారు. ఈ రెగోలిత్ కొలది మీటర్ల మందంగా వుంటుంది. నికాసికి వ్యోమగాములు ఇంబ్రియమ్ బేసిన్ నుంచి నమూనాలను సేకరించేటప్పుడు చంద్ర గర్భంలోతులో ఉన్న కొలి పదార్థాన్ని సేకరించకపోవచ్చు.

20 మొదలు 30 మీటర్లలోతుకు త్రవ్వడానికి వ్యోమగాములు లోపల, చేతి తాము దిగినచోటు కొద్ది దూరంలో ఉంటే ఒక కొత్త క్రేటర్‌ను ఏర్పాటు కొంటున్నారు.

ఈ క్రేటర్ అంచు 300 మీటర్ల వెడల్పు, 100 మీటర్లలోతు వుంటుంది. దీని అంచుపై వుండే శిలలు దీని అడుగునుంచి బయటికి చిమ్మబడినట్టివి. ఇవే ఇంబ్రియమ్ బేసిన్‌లోని అసలు పదార్థాలు.

"ఈ క్రేటు అంచునవున్న రాళ్ళను సేకరించి తీసుకురాగలమనుకొంటున్నాము" అని యాత్రకమాండరు లావెల్ చెప్పారు.

"కోన్ క్రేటర్‌కి దూరంగావుండే పదార్థాలను సేకరించి తీసుకురావడం ద్వారా చంద్రలోకపు

(మిగతా 9వ పేజీలో)

జనవాక్యం

సెకండరీ పాఠశాలలలో హెడ్మాస్టర్ల స్కేలు

ప్రధానోపాధ్యాయుని స్కేలు 230–14–370–15–460 గా ప్రకటితమైనది. ఇది చాలా అసంతృప్తికరమగు స్కేలు అనడంలో సందేహం లేదు. దీనిలోని అవకతవకలు అపరిమితములు. సుమారు ఏడు సంవత్సరాలు బి. ఇ. గా ఎనిచేసిన ఉపాధ్యాయుడు హెడ్మాస్టరుగా ప్రధానోపాధ్యాయుడు దార్యతను నిడుమిడిపడిపుతాడు. అప్పటికి అసిస్టెంటుగా అతనికి 145–10–215లో 245 కనీస వేతన మందుతుంది. అట్టి వానికి 230 ప్రారంభ వేతన మనటంలో అర్థం లేదు. సుమారు ఏడు సంవత్సరాలు పనిచేసిన ఉపాధ్యాయుడు సెకండ్‌గ్రేడు 10 సంవత్సరాలలోగాని, గరిష్ఠ ఎరిమిటికి చేరడు. అంటే తన 30 సంవత్సరాల సర్వీసులో మరొక పే రివిజన్‌లో అతడు గరిష్ఠ పరిమితికి చేరే అవకాశం వుండదు. పూర్వం చేసిన పే రివిజన్లు పూర్వం వున్న ప్రధానోపాధ్యాయులు గరిష్ఠ వేతనం జీతం పొందకుండానే రిటైరు అవుతారు.

జస్టిస్ పార్టీ కాలంలో వున్న 100–150, శ్రీ ప్రకాశం గారి కాలంలో చేయబడ్డ 150–200 స్కేళ్లు లెక్చరర్ స్కేలుకు తుల్యమైనవగుటయేకాక గరిష్ఠ వేతనం చేరడానికి అయిదేళ్లు ఎట్టనిశగా చేయబడినవి. ఇటీవలి కాలంలో ఈ సత్యాన్ని మరవడం మిక్కిలి విచారకరం. ఏ స్కేలులోనైనా ప్రధానోపాధ్యాయుడు పది సంవత్సరాలలో గరిష్ఠ ఎరిమితిని చేరేటట్టు వుండాలి. దీన్ని గమనించి నెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుని స్కేలు 250–25–500 గా నైనా సవరించగోరుచున్నాను.

పాలడుగు భీమశంకరరావు,
సెక్రటరీ, గుంటూరు జిల్లా నెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం, పేరేచర్ల.

"విజయవాడ సిటీ బస్సులు"

ప్రస్తుతం విజయవాడలో తిరుగుతున్న సిటీ బస్సులు కొన్ని మరీ అధ్వాన్న స్థితిలో వున్నాయి. ప్రయాణీకులు కూర్చొనే సీట్లు కొన్ని బస్సులలో పాతబడిపోయి, మర్యాదకు చిరిగిపోయి, కొన్ని ఎగిరిపోయి వున్నాయి. కొన్ని సీట్లు కూర్చొంటే వెనక్కి, ముందికి వూగిసలాడుతున్నాయి. విరిగిపోయిన సీట్లను వెల్డింగు చేయించక అలాగే ఉపయోగిస్తున్నారు.

ఇక బస్సులో నిలబడి వుండేవారికి పడిపోకుండా పైన పట్టుపట్టేందుకు వీలుగా అమర్చబడే ఇనుప కడ్డీలు కొన్ని బస్సులో సరైన స్థితిలో లేవు. మామూలుగా రెండు వరుసలలో నిలబడేవారికి రెండు ఇనుప కడ్డీలు అమర్చాలి. కాని, చాలా బస్సులలో ఒకటే వుండాలి. అవి కూడా సరి అయిన పద్ధతిగా వుండడంలేదు.

ఇట్టి లోపాయిష్టమైన బస్సులు ప్రస్తుతం విజయవాడలో చాలా వ

స్త్రీ జనాభ్యుదయానికి అవిరళమైన కృషి

ప్రత్యేకశాఖ ఆవశ్యకత ఎంతైనా కలదని అసెంబ్లీలో మంత్రిణి రోడామిస్త్రీ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22

"దేశంలోని జనాభాలో 53 శాతం స్త్రీలు వున్నారు. వారి స్థితి గతులను అభివృద్ధిపరచడానికి ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టవలసి వున్నది. కాబట్టి, స్త్రీ సంక్షేమ శాఖ చాల అవసరం" అని అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రిణి శ్రీమతి రోడామిస్త్రీ అన్నారు.

భిక్షకులు, భిక్షక గృహాలలో పైదీలవలె నాలుగుగోడల మధ్య వుండడానికి ఇష్టపడరని, భిక్షకగృహాలు సరిగా నడిచేయకపోవడానికి ఇదే కారణమని ఆమె అన్నారు.

భిక్షక వృత్తిని నిర్మూలించడానికి పొటులే తగు చర్యలు తీసికొనవలసివున్నదని ఆమె సూచించారు.

స్త్రీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న వివిధ కార్యక్రమాలను శ్రీమతి రోడామిస్త్రీ వివరించారు.

అంతకు ముందు జరిగిన చర్చలో శ్రీ వ్రగడ కోటయ్య ((ఎతిపక్ష కాంగ్రెసు) మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల నిధికి ఎప్పుడువస్తుం ? ప్రభుత్వం ఇంతవరకు తెలుపకపోవడంవల్ల వారిపట్ల ప్రభుత్వం ఎంత అశ్రద్ధ వహిస్తున్నదో అర్థమౌతుందన్నారు.

జనాభా ప్రాతిపదికగా మొత్తం జనాభాలో 51 శాతం వెనుకబడినవారువున్నారని, దీనికి తగినట్టుగా శాసనసభలోను, తదితర ప్రభుత్వ యంత్రాంగంలోను, అధికారంలోను అవకాశం కలిగించినప్పుడు వెనుకబడిన తరగతులవారు పైకి వస్తారని ఆయన అన్నారు

ఆర్థికంగా వెనుకబడి వారు అను నినాదం పేరుతో వస్తున్న కొత్త ధోరణిలో అసలైన వెనుకబడిన వారికి అన్యాయం జరుగుతున్నదని అన్నారు

శ్రీ మాణిక్‌రావు (టి. యు. ఎఫ్.) తన వసంగాన్ని కొనసాగిస్తూ హైదరాబాద్‌లో వేశ్యగృహాలు పెరిగిపోతున్నాయని, హోటళ్ళలో కొందరు రాజకీయ నాయకులే ఈ గృహాలను నడుపుతున్నారని ఆరోపిస్తూ, వాటిని అరికట్టడానికి ప్రభుత్వం వెనుకాడకూడదని అన్నారు.

శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ విద్యా విషయక స్కాలర్‌షిప్పులు. హాస్టల్స్ ద్వారా ఇవ్వడంకంటె నేరుగా తల్లి దండ్రులకే అందించడం మంచిదని అన్నారు.

శ్రీ వి. రామారావు (జనసంఘం) హరిజనులకు రాత్రి పాఠశాలలు వెంకొల్పాలన్నారు.

శ్రీమతి గాడ్‌ఫ్రే (నామినేటెడ్) భిక్షక గృహాలు సక్రమంగా నడవడం లేదన్నారు.

శ్రీమతి రిమాకుమారిదేవి (కాంగ్రెసు). పరిశ్రమలు వ్యాపారస్థుల నుంచి షెడ్యూల్డు తరగతుల వారిని రక్షించడానికి ప్రభుత్వం పరతి సౌకర్యాలు కలిగించాలన్నారు.

శ్రీమతి సుమిత్రాదేవి (టి. యు ఎఫ్.) ఇంతవరకు హరిజనాభివృద్ధికి నిర్దిష్టంగా చేపట్టగిన కృషి ఏమీ చేయలేదన్నారు.

శ్రీ బి.వి. రమణయ్య (రిపబ్లికన్) హరిజనులపట్ల జరుగుతున్న అన్యాయాలను పరిశీలించడానికి నిష్పక్షపాత న్యాయ విచారణ జరపాలని కోరారు.

శ్రీ సి.వి.కె. రావు హరిజనులపట్ల పాఠశాలలో వుండే దృక్పథాన్ని మార్చకపోతున్నామని, దీనికి కారణా లేమిటో ఆలోచించాలని అన్నారు.

శ్రీ జి. సూర్యనారాయణ (ప్రతిపక్ష కాంగ్రెసు) హరిజన హాస్టల్స్‌కు ఇచ్చే గ్రాంట్లు కలెక్టర్ల ద్వారా చెక్కుల రూపేణా ఇవ్వాలన్నారు.

శ్రీ రజాబ్ అలీ (మార్క్సిస్టు) మాట్లాడుతూకోయరైతులు సాగుచేసుకొనే భూములనుంచి వారిని బలవంతంగా నెట్టి వేస్తున్నారని ఆరోపించారు.

శ్రీ గోవిందదాసు (కాంగ్రెసు). హరిజనులకు సాగుకు వచ్చే సుక్షేత్రాలను కేటాయించాలన్నారు.

శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం (కాంగ్రెసు) శాసనసభలో 80 మంది హరిజన సభ్యులున్నా, హరిజనుల స్థితి బాగాలేదంటే వారే బాధ్యత వహించవలసి వస్తుందని, వారిలో ఐకమత్యం వుంటే బాగుండేదని అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి చర్చను ముగింపుస్తూ, స్త్రీ సంక్షేమ శాఖను రద్దుచేస్తే మంచిదన్నారు. ఈ శాఖ ఎందుకూ పనికిరాకుండా పోతున్నదన్నారు. హరిజనులకు జరుగుతున్న అన్యాయాల దృష్ట్యా, వారి స్థితిగతులను కిలుసుకోవాలన్నారు.

"నక్సలైట్స్‌ను నిషేధించండి"

కేంద్ర ప్రభుత్వానికి శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 22 — నక్సలైట్సును నిషేధించవలసిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి (శ్రీ ఎం కరుణానిధి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

నక్సలైట్స్ ప్రమాదంపై రాష్ట్ర అసెంబ్లీలో అడిగిన కొన్ని ప్రశ్నలకు శ్రీ కరుణానిధి సమాధానంచెబుతూ ఆయన పై విషయం తెలియచేశారు.

నక్సలైట్ పార్టీని నిషేధించనప్పుడు, దానికి సభ్యులను చేర్చుకొనే స్వేచ్ఛలేదా అని మార్క్సిస్టు సభ్యుడు ప్రశ్నించారు.

అమెరికన్ హోటల్‌లో అగ్నిప్రమాదం

18 మంది దుర్మరణం : 14 మందికి గాయాలు

నియాటెల్ (వాషింగ్టన్). మార్చి 22— మొన్న ఉదయం ఇక్కడ 62 గదులుగల హోటల్‌లో అగ్నిప్రమాదం సంభవించగా 18 మంది మరణించారు. 14 మంది గాయపడినారు.

ఆ హోటల్‌లో వున్నవారి 20 మందిని అగ్నిమాపకసిబ్బందివారు రక్షించారు. ఒక మహిళ అయిదవ అంతస్తు నుంచి క్రింద పడి మరణించింది

ఫిరోజ్‌పూర్‌వద్ద పాకిస్తానీ యువతి అరెస్టు

గూఢచారి అనే అనుమానంపై

ఫిరోజ్‌పూర్, మార్చి 22—పాకిస్తాన్‌కు తిరిగి వెళ్ళిపోతున్న ఒకఅందమైన యువతిని పోలీసులు గూఢచారి అనే అనుమానంతో నిర్బంధంలోకి తీసుకొన్నారు.

ఆమె 15 రోజుల క్రితం పాకిస్తాన్ నుంచి ఇండియావచ్చింది. ఆమె పేరు సుల్తానా (20) ఆమె బొంబాయి వెళ్ళడానికి పాస్‌పోర్టులోవుంది. అయితే ఆమె బొంబాయి వెళ్ళకుండా కాశ్మీర్‌లోను, ఇతర ప్రాంతాలలోను సర్యటిస్తున్నట్టు కనుగొన్నారు.

ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ స్టేషన్‌లో రైలు నుంచి దిగడంతో ఆమె ఒక భారతీయ అధికారికి టెలిఫోన్ చేసిందని, ఆ అధికారి స్కూటర్‌పై స్టేషన్‌కు వచ్చి, ఆమెను తీసుకెళ్ళారని పోలీసులు అంటున్నారు.

రైల్వే పోలీసులకు అనుమానం కలిగి సరిహద్దు అధికారులను హెచ్చరించారు. ఆమె పాకిస్తాన్‌లో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అరెస్టు చేశారు.

కాశ్మీర్‌లో నాయకత్వం మార్పు సమస్య

కేంద్ర నాయకులతో శాసనసభ్యుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, మార్చి 22— పార్టీ నాయకత్వంలో మార్పును కోరుతూ కాశ్మీర్ కాంగ్రెసు ప్రత్యర్థి వర్గం శాసనసభ్యులు కేంద్ర నాయకులతో జరిపిన తొలిదశ సంప్రతింపులు ముగిసాయి.

అధికార పక్షం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తోను, వారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్‌తోను 31 మంది కాశ్మీర్ శాసనసభ్యులు నిన్న ఉదయం చర్చలు జరిపారు.

విదేశాంగ మంత్రిని, హోం వ్యవహారాల, మంత్రిని ఇంతకు పూర్వం కలుసుకొన్నారు.

కేరళలో రాష్ట్రపతి పాలన

శ్రీ అచ్యుతమీనన్ ప్రకటనపై శ్రీ నంబూద్రిపాద్ విమర్శ

త్రివేంద్రం, మార్చి 22— రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధింగలరని అధికారంలో వున్న మినిస్ట్రీవారు చేసిన ప్రకటన గవర్నర్ శ్రీ విశ్వనాథన్‌పై తీవ్ర ఆరోపణ అని కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ విమర్శించారు.

ఏ సభ్యుడైనా గవర్నర్‌కు లిఖితపూర్వకంగా 66 మంది సభ్యులు తనను బలపరుస్తున్నట్టు తెలియజేసినపక్షంలో ఆ వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమించవలసి వుంటుందని శ్రీ నంబూద్రిపాదీ అన్నారు.

సాధ్యమైనంతవరకు రాష్ట్రపతి పాలన నిరోధించాలని గవర్నర్ కోరుతున్నారని ఆయన అన్నారు.

తాము శ్రీ అచ్యుతమీనన్‌ను బలపరుస్తున్నట్టు మెజారిటీ ఎం. ఎల్. ఎ లు హోమ్ వివ్వనప్పటికి గవర్నర్ ఆయనను ఆహ్వానించారని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కంపెనీల చట్టం సవరణకు ప్రభుత్వ యోచన

మేనేజింగ్ ఏజన్సీస్‌ను సంప్రతింపుల సంఘాలుగా మార్చకుండా నిరోధించడానికి

న్యూఢిల్లీ, మార్చి 22— ఏప్రిల్ మూడవ తేదీ నుంచి రద్దు చేయనున్న మేనేజింగ్ ఏజన్సీలు సంప్రతింపుల సంఘాలుగా మారకుండా నిరోధించడానికి అవసరమైన అధికారాలు సేకరించే నిమిత్తం ప్రభుత్వం కంపెనీల చట్టం సవరించాలని యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

చట్టం ప్రకారం ఇది వరకు ఇటి మార్పును నిరోధించే అధికారం ప్రభుత్వానికి లేదు.

తాగునీరు పరిశోధన కేంద్రాలు

మరికొన్ని రాష్ట్రరాజధానులలో నెలకొల్పాలని ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, మార్చి 22—వాతావరణ పరిశోధన అవసరాలను ఎదుర్కొనే నిమిత్తం పరిశోధనా కేంద్రాలను మరి పెక్కుచోట్ల స్థాపించడానికి వాతావరణ పరిశోధనా శాఖ పథకాలు తయారు చేస్తున్నది.

ఈ సంవత్సరం రాష్ట్ర వాతావరణ పరిశోధన కేంద్రాలు రెండింటిని జైపూర్‌లోను, గౌహతిలోను ప్రారంభిస్తారు.

1971—72లో త్రివేంద్రం. లక్నోలలోను 1972—73లో హైదరాబాద్, బెంగుళూరు, పాట్నాలలోను ఈ కేంద్రాలను నెలకొల్పుతారు.

పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ మరికార్ చిన్నకార్ల ఫ్యాక్టరీని తమ రాష్ట్రములో నెలకొల్పాలని జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో తాను కోరినట్టు తెలియజేశారు.

"తాగునీరు పరిశోధన కేంద్రాలు"

మరికొన్ని రాష్ట్రరాజధానులలో నెలకొల్పాలని ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, మార్చి 22—వాతావరణ పరిశోధనకు అవసరాలను ఎదుర్కొనే నిమిత్తం పరిశోధనా కేంద్రాలను మరి పెక్కుచోట్ల స్థాపించడానికి వాతావరణ పరిశోధనా శాఖ పథకాలు తయారు చేస్తున్నది.

ఈ సంవత్సరం రాష్ట్ర వాతావరణ పరిశోధన కేంద్రాలు రెండింటిని జైపూర్‌లోను, గౌహతిలోను ప్రారంభిస్తారు.

1971—72లో త్రివేంద్రం. లక్నోలలోను 1972—73లో హైదరాబాద్, బెంగుళూరు, పాట్నాలలోను ఈ కేంద్రాలను నెలకొల్పుతారు.

"నక్సలైట్స్‌ను నిషేధించండి"

కేంద్ర ప్రభుత్వానికి శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 22 — నక్సలైట్సును నిషేధించవలసిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి (శ్రీ ఎం కరుణానిధి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

నక్సలైట్స్ ప్రమాదంపై రాష్ట్ర అసెంబ్లీలో అడిగిన కొన్ని ప్రశ్నలకు శ్రీ కరుణానిధి సమాధానంచెబుతూ ఆయన పై విషయం తెలియచేశారు.

నక్సలైట్ పార్టీని నిషేధించనప్పుడు, దానికి సభ్యులను చేర్చుకొనే స్వేచ్ఛలేదా అని మార్క్సిస్టు సభ్యుడు ప్రశ్నించారు.

లావోస్ ప్రధానికి వాషింగ్టన్ నాయకుని వర్తమానం

ప్రత్యేక వార్తాహరుడు వియన్‌టయన్ రాక

వియన్‌టియన్, మార్చి 22 పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సుపానువాంగ్ ప్రధాని సౌవన్నఫూమాకు మొన్న ప్రత్యేక వార్తాహరుని ద్వారా ఒక వర్తమానం పంపారు.

ఈ వర్తమానం తీసుకొని వచ్చిన కర్నల్ ఫ్రాడిల్ టిప్‌జన్‌కు విమానాశ్రయంలో పాథెట్ లావో ప్రతినిధి స్వాగతం చెప్పారు.

మీరు ఎంతకాలం వియన్‌టియన్‌లో వుండగలరని ప్రశ్నించగా పరిస్థితులు అనుమతించినంతకాలం వుండగలనని ఆయన బదులు చెప్పారు.

ప్రధాని సౌవన్నఫూమా మీరు పాథెట్ లావోసందేశాన్ని అందజేయగలనని చెప్పారు. ఆయనను విమానాశ్రయంలో చైనా ఉత్తర వియత్నాం, రష్యా. పోలెండ్ దౌత్యప్రతినిధులు కూడా కలుసుకొన్నారు.

దక్షిణ చైనాలో మూకుమ్మడి ఉరితీతలు

హాంకాంగ్, మార్చి 22 — దక్షిణ చైనాలోని క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో పెద్దఎత్తున విచారణలు జరిగిన తర్వాత మార్చి ఒకటవ తేదీ నుంచి వంద మందికిపైగా ఉరితీసినట్టు ఆ రాష్ట్రం నుంచి వస్తున్న యాత్రికులు చెబుతున్నారు.

హత్య, మానభంగం అవినీతి, గూఢచారి చర్యలు జరిపారన్న ఆరోపణలపై విచారణ జరిపి న్యాయస్థానం మరణ శిక్షలు విధించిన తర్వాత వారిని కాల్చివేయడం జరిగింది.

పీకింగ్. మరికొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా పెక్కుచుందిని ఉరితీసినట్టు వార్తలు అందుతున్నవి.

అల్యూమినియం ధరలు

క్రమబద్ధం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 22— అల్యూమినియం ధరలను, దాని ఉత్పత్తుల ధరలను వెంటనే క్రమబద్ధం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కొత్తగా నిర్ణయించే ధరలో డీలర్స్ కమిషన్ కూడా కలిసే వుంటుంది. అయితే ఎక్స్‌పోర్ట్ సంకాలు, కేంద్ర అమ్మకం పన్ను, రవాణా, ఇన్సూరెన్సు చార్జీలు అదనంగా చెల్లించవలసివుంటుంది.

ప్రస్తుతానికి ప్రభుత్వం వాటికి 1970 ఫిబ్రవరి 28కు ముందున్న ఫ్యాక్టరీ ధర వుండాలని నిర్ణయించింది.

ఇజ్రాయెల్‌కు అమెరికా కొత్తగా ఫాంటమ్ విమానాలు

వాషింగ్టన్‌తో సిరియా దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పుకొనడానికి వీలుగా వార్త.

సివిల్ సప్లయిల శాఖలో అవినీతి నివారణ విభాగం రద్దుకాగలదా?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

సివిల్ సప్లయిల శాఖలో అవినీతి నిరోధక విభాగాన్ని త్వరలోనే రద్దుచేయనున్నట్టు అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

ఆహారం విషయంలో సవరించిన ప్రభుత్వ విధానం దృష్ట్యా "విజిలెన్స్ సెల్" అవసరం లేదని ప్రభుత్వ విధానకర్తలు అభిప్రాయపడుతున్నట్టు తెలియవచ్చింది.

జనవరి 25 నుంచి వ్యవసాయదారుల నుంచి ధాన్యం లెవీ సేకరణను రద్దుచేసిన విషయం పాఠకులకు విదితమే. జిల్లాలతో ఏర్పాటైన ఆహార మంత్రాలాల సంఖ్య కూడా అనుసంధి రెండుకు తగ్గింది. హైదరాబాద్‌లో బహిరంగమైన రేషనింగ్, విశాఖపట్నంలో ఉద్దేశపూర్వకమైన రేషనింగ్ కూడా రద్దు అయింది.

రాష్ట్రంలో ఆహారధాన్యాల రవాణా నిబంధనలను సడలించిన కారణంగా, విజిలెన్స్‌సెల్ ఇక అవసరం లేదని ప్రభుత్వ విధాన కర్తలు భావిస్తున్నారు. అయితే, విజిలెన్స్ సెల్‌కు ఈ వ్యవహారాలకు ఏమీ సంబంధం లేదు.

నిజానికి కొత్త ఆహార విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రాల మధ్య నానాటికీ పెరుగుతున్న ఆహారధాన్యాల దొంగ రవాణాను నివారించడంలో విజిలెన్స్ సెల్ బాధ్యతలు లక్షితమైనాయి. కడచిన రెండు మాసాలలో తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర సరిహద్దులలో ఆహారధాన్యాల దొంగరవాణా పెచ్చు పెరిగింది. ఇట్టి దొంగ వ్యాపారాన్ని సమర్థంగా అరికట్టకపోతే, ధరలు పెరిగే ప్రస్తుత ధోరణి కొనసాగి, వినియోగదారులు పెక్కు ఇబ్బందులకు లోను కావలసిన పరిస్థితి ఏర్పడగలదు.

పోయిన రెండు సంవత్సరాలుగా రాష్ట్రాల మధ్య ఆహారధాన్యాల దొంగ రవాణాను నిరోధించడంలో విజిలెన్స్ ప్రముఖపాత్ర వహించింది. సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు సమర్థమైన నాయకత్వం కింద ఈ ప్రత్యేక విభాగం అనన్య సేవలు ఒనర్చగలిగింది.

విజిలెన్స్ సెల్ అద్భుత కృషి

సివిల్ సప్లయిల శాఖలో విజిలెన్స్ సెల్ జనవరి, ఫిబ్రవరి మాసాలలో 3,500 క్వింటాల్స్ ఆహారధాన్యాలతో సహా 8.5 లక్షల విలువగల అస్తులను స్వాధీనంచేసి కొన్నట్టు సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

మొత్తం306మందిని అరెస్టుచేయగా,వారి 250 మంది తిండిగింజల దొంగవ్యాపారులే నని, మిగిలినవారిలో 11 మంది మిల్లర్లు, ఆస్థుడు బోరు వర్తకులు వున్నారని ఆయన తెలిపారు.

రాష్ట్రం సరిహద్దులలో ఏడు లారీలను, 70 బండ్లను, అయిదు ఎడ్లవలను, 200 జంతువులను అటకాయించి, పట్టుకొన్నట్టు ఆయన చెప్పారు.

ఇదే కాలంలో 50మంది దొంగ రవాణా దారులను శిక్షించినట్టు, వారిలో పది మందికి జెయిల్‌శిక్ష విధించినట్టు, మిగిలినవారికి జరిమానాలు వేసినట్టు ప్రకటించారు.

దాదాపు 40 వేల రూపాయల విలువగల అస్తులను జప్తుచేసినట్టు, వాటిలో 220 క్వింటాల్స్ ఆహారధాన్యాలు కూడా వున్నట్టు ఆయన వెల్లడించారు

తొమ్మండుగురు కిరోసిన్ వర్తకులను అరెస్టుచేసినట్టు వారి నుంచి 1,500 లీటర్ల కిరోసిన్ పట్టుకొన్నట్టు ఆయన చెప్పారు.

శ్రీ చవాన్ మద్రాసు ఆగమనం

మద్రాసు, మార్చి 22— దక్షిణ భారతంలో రెండు రోజులు పర్యటించే నిమిత్తం కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ నేడు ఇక్కడకు వచ్చారు.

ఆయన వచ్చిన పుష్పక్ విమానంలో ఆయనతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, శ్రీ టి.ఎస్. మూర్తి, అంజాగన్‌లు కూడా వచ్చారు.

తిరువ్వి నమీపంలోని పుదుక్కోట వద్ద శ్రీ అన్నాదురై విగ్రహానికి ఆయన ఆవిష్కరణ జరుపుతారు. తిరుచిరాపల్లి లోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు.

పంజాబు గ్రామంలో కొట్లాట: ముగ్గురి మృతి

మోగా, మార్చి 22— ఇక్కడికి సమీపానగల తల్వాండిబాయ్ అను గ్రామంలో రెండు వర్గాల మధ్య నిన్న జరిగిన కొట్లాటలో ముగ్గురు మరణించినట్టు పెక్కుమంది గాయపడినట్టు తెలియవచ్చింది.

సుమారు ఎనిమిది మంది ఒక ఇంటిపై దాడి చేసి, దానిలో నివసిస్తున్న వారిని తుపాకితో కాల్చి చంపినట్టు పోలీసులు చెప్పారు.

ఈ దాడిలో మరణించిన వ్యక్తి సోదరుడు ఎడమ కాల్పులు జరపగా ఇద్దరు తీవ్రంగా గాయపడినట్టు. వారిలో ఒకరు తర్వాత గాయాలకు ఆసుపత్రిలో మరణించినట్టు పోలీసులు తెలియచేశారు.

ఈ కలహానికి కారణం ఏమిటో తెలియరాలేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఎన్నికపట్ల డి.ఎం.కె. వైఖరి

శ్రీ కరుణానిధి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22 — రాజ్యసభకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఎన్నికను తాము నిరోధించడ పోవడమేకాక సుగమం కూడా చేయబోమని నిన్న ఇక్కడ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రకటించారు.

కేంద్ర ఆహార మంత్రి, అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఏర్పాటు చేసిన విందుకు హాజరయ్యేముందు డి. ఎం. కె. నాయకుడు శ్రీ కరుణానిధి విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం కేంద్ర మంత్రివర్గంలో చేరడానికి తోడ్పడడం తమ ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదా అన్న ప్రశ్నకు సమాధానంగా శ్రీ కరుణానిధి ఇట్టి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

26 న మార్క్సిస్ట్‌పార్టీ అత్యవసర సమావేశం

బెంగాల్‌లోని తాజా పరిస్థితులను సమీక్షించే నిమిత్తం

కలకత్తా, మార్చి 22— రాష్ట్రపతిపాలన విధింపు అనంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితిని సమీక్షించే నిమిత్తం మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర శాఖ ఈ నెల 26 న అత్యవసర సమావేశం జరుపనున్నది.

రెండు రోజుల పాటు జరిగే సమావేశానికి జిల్లా కమిటీల కార్యదర్శులు కూడా హాజరవుతారు.

రాష్ట్రంలో మినిఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటు జరుగుతున్న "కుట్ర" గురించి రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపాలని తాము కోరనున్న కోరిక గురించికూడా చర్చిస్తారు.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు విద్యార్థి సంఘాలవారు మార్చి 25న ప్రదర్శనలు జరుపుతారట.

పోలీసులచే 150 బాంబుల స్వాధీనం

బెర్లిపుటా ప్రాంతంలో పోలీసులు బాంబుల అన్వేషణ సాగిస్తూ వుండగా మరొకచోట ఒక బాంబు పేలి ఇద్దరు పిల్లలు మరణించారు.

తమ ఇండికి సమీపంలోవున్న ఏదో ఒక పదార్థాన్ని పట్టుకున్న ఇద్దరు పిల్లలు-అన్నాచెల్లెలు ఆ పదార్థం పేలడంతో మరణానికి గురిఅయినట్టు పోలీసులు 150 బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

బంగ్లా కాంగ్రెస్ సూచన

మార్పిస్టులు లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయడంగాని, మధ్యంతర ఎన్నికలు జరపడం గానిరెండు మార్గాలని బంగ్లా కాంగ్రెస్ సూచించింది

వారి సెక్రటేరియట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసినట్లు శ్రీ సుశీల్ కుమార్ ధారా వెల్లడించారు.

బాస్టన్ పట్టణంలో ఒక కుటుంబ సభ్యుల పట్ల జరిగిన అత్యాచారాల విషయమై దర్యాప్తు జరిపించాలని సమావేశంలో కోరారు.

ప్రశాస్త్యమయిన ప్రత్యామ్నాయ నాయకత్వం ఏర్పడడానికి వీలుగా ప్రజాస్వామ్య శక్తులు శ్రీ అజయ్ ముఖర్జిని పూర్తిగా బలపరచాలని రాష్ట్ర పి. ఎస్. పి. ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

రెండురోజులు జరిగిన సమావేశంలో ఒక తీర్మానంచేస్తూ, ఇది ప్రస్తుత పరిస్థితిలో అత్యావసరమని వారుస్పష్టంచేశారు.

శ్రీ ముఖర్జీ. జ్యోతిబసులకు భద్రతా ఏర్పాటు కొనసాగింపు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయముఖర్జీ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసులకు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లు ఇంకా కొంతకాలం కొనసాగిస్తారని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

కృష్ణా జిల్లాలో 6 వేల మంది టీచర్ల నిరవధిక సమ్మె

మార్చి 25 నుంచి ప్రారంభం

విజయవాడ, మార్చి 22 కృష్ణాజిల్లా జాతీయ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి మొన్న ఈ క్రింది ప్రకటన చేశారు.

ఆంధ్ర ఉపాధ్యాయ కార్యాచరణసంఘం ఆ దేశం మేరకు జిల్లాలోని ఆరు వేల మంది ఉద్యోగులు మార్చి 25 వ తేదీ నుంచి నిరవధికసమ్మె చేస్తారని శ్రీ కృష్ణమూర్తి తెలియజేశారు.

ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఈ సమ్మెచేస్తున్నారని. ప్రభుత్వానికి సమయం యింకా మించిపోలేదని, కాబట్టి టీచర్ల కనీస కోర్కెలను యిప్పటికైనా అంగీకరించి సమ్మెను నివారించాలని ఆయన తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీ, మార్చి 22 — అఖిల భారత పార్లమెంట్ సభ్యుల సమాలోచన సంఘం సమావేశంలో భారత్‌కృషిక్ సమాజ్ వ్యవహారాలపై గంటకుపైగా చర్చ జరిగింది.

సమాజ్ కిష్టబడిన గ్రాంటుల గురించి, మాజీన చెల్లిస్తున్న పన్నుల పరిహారాల గురించి ప్రభుత్వ వరిశీలన గురించి సభ్యులు ప్రభుత్వాన్ని పెక్కు ప్రశ్నలు వేశారు.

చక్కెర, పొగాకులపై అమ్మకం పన్ను విధింపు అధికారం మార్పు సమస్య

—ప్రత్యేక కమిటీ పరిశీలిస్తుందట

న్యూఢిల్లీ, మార్చి 22—

చక్కెర, పొగాకు, వస్త్రాలపై అమ్మకం పన్ను విధించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తిరిగి ఇవ్వాలన్న సమస్యను జాతీయాభివృద్ధి మండలి కమిటీ ఒకటి పరిశీలించగలదని తెలుస్తున్నది.

నిన్న జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో అయిదవ ఫైనాన్స్ కమిషన్ సిఫారుల్ల దృష్ట్యా, ఈ సమస్యను పునఃపరిశీలించడం అవసరమని ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో పాటు పలువురు సూచించిన మీదట ఈ నిర్ణయం గైకొన్నారు.

నిన్న అయిదు గంటలపాటు అసంతృప్తిగాజరిగిన చర్చలలో ప్రత్యేకసహాయం కింద ఇచ్చే 800 కోట్లలో తమకు వాటాలు కావాలని పలువురుముఖ్యమంత్రులు కోరారు.

ఋణవిమోచన కోసం ఉద్దేశించబడిన ఈ సహాయ పథకం గురించి చర్చలలో అధికసంఖ్యాకులు మాట్లాడారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ఈ పథకానికి తీవ్ర అభ్యంతరంతెలిపారు.

కొన్ని రాష్ట్రాలకు ప్రణాళికేతర సహాయం క్రింద అంత మొత్తం కేటాయించడానికి ప్రణాళికా సంఘానికి అధికారంలేదని ఆయన హెచ్చరించారు

ప్రత్యేక సహాయ పథకాన్ని వెనుకబడిన రాష్ట్రాలకని పరిమితి విధించకుండా అన్ని రాష్ట్రాలలోని వెనుకబడిన ప్రాంతాలకు వర్తింపచేయాలని గుజరాత్ ఆర్థిక మంత్రి సూచించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ప్రత్యేక సహాయ పథకం పట్ల హర్షం వెలిబుచ్చారు. అయితే కరవు బాధిత రాష్ట్రాలకు ఎక్కువ మొత్తాలు కేటాయించాలని కోరారు.

రాష్ట్రాలకు మరింత అధికంగా నిధులు కేటాయించాలని మైసూరు ముఖ్యమంత్రి కోరారు.

జానపద నృత్యాల విశిష్టత

గవర్నర్ ఖందూభాయ్ దేశాయ్ అభిభాషణ

హైదరాబాద్, మార్చి 22— హైదరాబాద్‌లో జరుగుతున్న జానపద నృత్య దినోత్సవం నిన్న ప్రారంభమైంది

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న ఈ దినోత్సవం బషీర్‌బాగ్‌లోని లేడీ హైదరి క్లబ్‌లో ప్రారంభమైంది.

గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ, జానపద నృత్యాలు కార్మిక కర్షకులు అనుభవాలు ప్రజల కళాభిరుచికి నిలయాలని వాటి ప్రాధాన్యాన్ని వక్కాణించారు.

ఈ ప్రజలు ప్రకృతిలో కాఠిన్యం పొందే పవిత్ర జీవితాలను గడుపువారని, వెనుకబడిన వారుగా పరిగణింపబడే ఈ అనామతి ప్రజలు కళాభిరుచులు గలవారని గవర్నర్ అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన విద్యా శాఖ మంత్రి శ్రీ నరసింహారావు ఈ దిశ్యోత్సవాన్ని ఏర్పాటుచేసిన అకాడెమివారిని అభినందించారు.

యావద్భారతంలో, అంతెందుకు సమస్త ప్రపంచంలో జానపద నృత్యం సామాన్య లక్షణాలను సంతరించుకొన్నవని మంత్రి అన్నారు. జానపద కళారూపాలు ఏవైనప్పటికి. మానవ ఉద్రేకాల అభివ్యక్తికరమే ఈ నృత్యంలోని ప్రధాన ఇతివృత్తమని ఆయన చెప్పారు.

రె

"తూర్పు, పశ్చిమ జర్మనీల వైఖరులలో మార్పులేదు"

విల్లీబ్రాంట్‌తో జరిపిన చర్చలపై బెర్లిన్ పార్లమెంట్‌లో ప్రధాని స్టాప్ ప్రకటన

బెర్లిన్, మార్చి 22— పశ్చిమ జర్మనీ చాన్సలర్‌తో తన చర్చలవల్ల ఉభయ దేశాల వైఖరులలో ఎట్టి మార్పు కానరాలేదని తూర్పు జర్మనీ ప్రధాని విల్లీస్టాప్ నిన్న పార్లమెంట్‌లో చెప్పినట్టు తెలుస్తున్నది.

తూర్పుజర్మనీ వార్తల పార్లమెంటులో ప్రసంగిస్తూ ఆయన ఎర్ఫర్ట్‌లో గురువారం జరిగిన శిఖరాగ్ర సమావేశం గురించి వివరించారు.

శాంతి పరిరక్షణ, తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య శాంతియుత సహజీవనం మొదలగు మౌలిక సమస్యలపై లోగడవలె విభిన్న వ్యాఖ్యలు వస్తున్నాయని ఆయన అన్నారు.

తూర్పు జర్మనీకి వెంటనే దౌత్యరీత్యా గుర్తింపు నివ్వడానికే బ్రాంట్ తన సంసిద్ధత తెలియజేయనందుకు ఆయన విచారం వ్యక్తంచేశారు.

రెండు జర్మనీల మధ్య సంబంధాలు మెరుగుపడాలంటే తూర్పు జర్మనీకి పశ్చిమ జర్మనీ దౌత్యరీత్యా గుర్తింపడం అవసరమని స్టాప్ చెప్పారు.

విల్‌బ్రాంట్ ప్రకటన

జ్యూరిచ్‌లో అణుశక్తి పరిశోధనా కేంద్రంలోని కార్మికుల సమావేశంలో పశ్చిమ జర్మనీ చాన్సలర్ బ్రాంట్ మాట్లాడుతూ భవిష్యత్తు చర్చలలో తూర్పుజర్మనీ ఎట్టి అవరోధాలు కల్పించబోదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కిసింగర్ హెచ్చరిక

స్టట్‌గార్ట్‌లో మాజీ చాన్సలర్ కుర్ట్ జార్జ్ కిసింగర్ తమపార్టీ హాంబర్గ్‌లో మాట్లాడుతూ తూర్పు జర్మనీని చట్టరీత్యా గుర్తించడానికి ఎట్టి ప్రయత్నం జరిగినా తాము పూర్తిగా ప్రతిఘటించగలమని హెచ్చరించారు.

యు. పి. మంత్రి వర్గం

విధాన సభలో అవిశ్వాస తీర్మానం ఓటమి

లక్నో, మార్చి 21 - ఉత్తర ప్రదేశ్‌లోని చరణ్‌సింగ్ మంత్రి మండ్లి నేడు రాష్ట్ర విధానసభలో ప్రతిపక్షం తెచ్చిన అవిశ్వాస తీర్మానం 67 ఓట్ల తేడాతో వీగిపోయింది.

విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీల వ్యథి

అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్, మార్చి 21— విశాఖపట్టణం సెంట్రల్ జైలులో సరైన వైద్య సదుపాయాలు లేక ఒక్క బైటి అయినా మరణించలేదని ముఖ్యమంత్రి తరఫున దేవస్థానం మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

వైద్య సదుపాయాలులేక విశాఖపట్టణం సెంట్రల్ జైలులో 12 మంది నక్సలైట్స్ మరణించారని శ్రీ జి. శివయ్య ఆరోపిస్తూ ఒక సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

1969-70 లో జైలులో తొమ్మిదిమంది మాత్రమే మరణించారు. వారిలో నలుగురు నక్సలైట్స్ వున్నారు.

రిత్తక్షీణ, హృన్రోగం వృద్ధాప్యాలతో వారు మరణించినట్టు మంత్రి వివరించారు.

సెంట్రల్ జైలులో ఇప్పుడు తొమ్మిది వున్నా ఖైదీలందరికి సమగ్రమైన వైద్య సదుపాయాలు కల్పించినట్టు మంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

మంత్రి చెప్పిన సమాధానంలో శ్రీశివయ్య తృప్తి చెందలేదు.

ఏదో ఎర్రిపుల్లలో మరణాలు సంభవించాయా దీర్యాప్తు జరిపించాలని శ్రీ శివయ్య కోరారు.

అయితే, మంత్రి సమాధానం చెప్పలేదు.

మేనేజిమెంట్లలో పత్రికల పనివారికి ప్రాతినిధ్యం

శాసనం తేవాలని రేంద్రానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, మార్చి 22— వార్తా పత్రికల మేనేజిమెంట్లలో పనివారికి ప్రాతినిధ్యం కల్పిస్తూ భారత ప్రభుత్వం ఒక శాసనం తీసుకురావాలని అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. ఎస్. భూషణరావు నేడు కోరారు.

శ్రీ భూషణరావు గౌరవార్థం ఆంధ్ర ప్రదేశ్ వార్తాకేంద్రాల సంఘం యిక్కడ ఏర్పాటుచేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కార్మికులకు న్యాయం కలుగజేస్తానని ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ముఖ్యంగా వార్తా పత్రికలలో పనిచేసే పనివారికి ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు.

ఈ విందుకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వానుదేవరావు సమాధానం. జనసంబంధ శాఖ డైరెక్టర్ శ్రీ పి. వామనరావు హాజరయ్యారు.

పాత్రికేయులు తమ హక్కుల సాధనకు స్వంతబలంమీద దృష్టి మీదనే ఆధారపడాలని శ్రీ భూషణరావు చెప్పారు. పత్రికల వారి తక్షణ లక్ష్యం మేనేజిమెంట్లలో వ్రాతి విధ్యం సాధించడం. ఈ లక్ష్యాన్ని 1972 నాటికి సాధించాలని ఆయనన్నారు.

నేడు వార్తా పత్రికల ఎడిటర్లుగున్న అనేక సమస్యలను గురించి శ్రీ భూషణరావు ప్రస్తావించారు. మేనేజిమెంటుకు, ఎడిటర్లకు మధ్య చిచ్చులు కల్పించే మధ్య దళారీలు వుంటారని ఆయన అన్నారు.

పోనీ, రేపో ప్రజలకు నోటిలోన్ని ప్రసాదిస్తానని హామీ ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం వార్తాపత్రికలలోని పనివారిని విస్మరించకూడదని ఆయన అన్నారు. నేటి జాతీయ వ్యవస్థలో వార్తా పత్రిక విశిష్ట స్థానంలో వున్నదన్నారు.

అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. వాగేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు వందన సమర్పణ చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం

పెద్ద తప్పిదం కాగలదని చెస్టర్ బౌల్స్ హెచ్చరిక

న్యూయార్క్, మార్చి 22— పాకిస్తాన్‌కు టర్కీ ద్వారా ఆయుధాలను విక్రయించాలన్న అమెరికా ప్రతిపాదనను ఇండియాలోని అమెరికా మాజీ రాయబారి చెస్టర్ బౌల్స్ నిశితంగా విమర్శించారు.

న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ పాకిస్తాన్‌కు ఆయుధాలు విక్రయించే పర్యవసానం, పాకిస్తాన్‌కు అమెరికా అలాంతర్గామిని కొనుక్కు ఇవ్వాలన్న అమెరికా ప్రతిపాదిత సభకు నిందిన సాయుధ దళాల ఉపసంఘం పర్యవసు ఆయన విశితంగా విమర్శించారు.

ఆసియామీద్ల అమెరికా విధానంలో విజ్ఞత లోపించినదా? గతంలో చేసిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకొనలేదా? అని బౌల్స్ ప్రశ్నించారు.

ఐజెన్ హోవర్, డిల్లెస్‌ల కాలంలో ప్రారంభమైన పాకిస్తాన్‌కు ఆయుధ సహాయ కార్యక్రమాన్ని చరిత్రకారులు భవిష్యత్తులో "పెద్ద తప్పు"గా చిత్రించగలరని బౌల్స్ హెచ్చరించారు.

సింథటిక్ డ్రగ్స్ మేనేజిమెంట్ వైఖరి

కార్మికుల సభలో శ్రీ సి. వి. కె. రావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21— సింథటిక్ డ్రగ్స్ కార్మికుల సభ నిన్న సాయంత్రం ఫ్యాక్టరీ వద్ద జరిగింది.

సభకు కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ వజీర్ అధ్యక్షత వహించారు. ఈ సభలో శ్రీ సి. వి. కె. రావు, శ్రీ రావి అమ్మయ్య తదితరులు ప్రసంగించారు.

కార్మికుల కోర్కెలను శ్రీ సి. వి. కె. రావు సమర్థించారు.

సమ్మెకు ప్రేరేపించిన మేనేజిమెంట్ వైఖరి పట్ల ఆందోళన వ్యక్తపరచారు.

సింథటిక్ డ్రగ్స్ కార్మికులు మార్చి 9 వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు.

శాసనసభలో ఈ సమస్యను ప్రస్తావించగలమని శ్రీ సి. వి. కె. రావు హామీ ఇచ్చారు.

కార్మికులలో ఐక్యత అవసరమని శ్రీ రావి అమ్మయ్య ఉద్బోధించారు.

కార్మికులలో భీరుత్వ తేవలదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు?

సాదిక్ స్థానే మరొక లెజిస్లేచర్ నాయకుని ఎన్నికకు ఖాశీ వర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 21— ముఖ్యమంత్రి శ్రీ జి ఎమ్. సాదిక్ స్థానంలో లెజిస్లేచర్ నాయకునిగా మరొకరిని రెండు రోజులలో ఎన్నుకొనాలని కాశ్మీర్ అసెంబ్లీలో అధికార కాంగ్రెసు తిరుగుబాటు వర్గానికి చెందిన 31 మంది సభ్యులు నిశ్చయించినట్టు ఆ వర్గం ప్రతినిధి నేడు ప్రకటించారు.

ప్రతినిధి శ్రీ ఎమ్. ఎస్. కౌల్ విలేకరులతో మాట్లాడుతూ "మార్చి 29 లోగా శాసన సభను సమావేశపరచడానికి సాదిక్ చేసే ప్రయత్నాన్ని ప్రతిఘటించడానికి నూతన నాయకునిఎన్నిక త్వరగా జరగాలని చెప్పారు.

బడ్జెట్‌ను 31 వ తేదీకి ముందుగానే ఆమోదింపజేయడం, తద్వారా రాష్ట్రపతి పాలన విధింపు, అసెంబ్లీ రద్దు, రాజ్యాంగం విధానాల సంక్షోభాన్ని సృష్టించి ప్రయత్నాన్ని ప్రతిఘటించడానికి నూతన వాయువని ఎన్నిక జరుగుతుందని అన్నారు.

రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచగలమని తమ వర్గం గవర్నర్ ఎదుట స్పష్టంగా చెప్పగలదని అప్రతినిధి చెప్పారు.

ముగ్గురు ఇండిపెండెంట్లు, నలుగురు జాతీయ కాంగ్రెసు సభ్యుల మద్దతు తమకు కలదని ఈ వర్గం ప్రకటించింది.

తిరుగుబాటు వర్గం సభ్యులందరు వేరు వేరుగా అధికార కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణను కలుసుకొన్నారని. తామందరు స్వయంగా శ్రీ సాదిక్‌ను సమర్థించడం మానుకొన్నట్టు చెప్పారు.

నాయకుడుగా ఎవరిని ఎన్నుకొన నున్నారని అడుగగా "ఎవరో సుస్పష్టమే"నని ఆ ఎమ్. ఎల్. ఎ లు అన్నారు.

శాసన సభ్యులు పి. సి. సి. ప్రెసిడెంట్ మీర్ ఖాసిమ్‌ను సమర్థిస్తున్నారు.

శ్రీ సాదిక్‌తో సహా కాంగ్రెసు సభ్యులందరిని ఆహ్వానిస్తామని శ్రీకౌల్ చెప్పారు.

ఈ సమావేశానికి ఎవరైనా వరిష్ఠులను వంపించవలసిందని అధికార కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని కోరినట్టు కూడా ఆయన తెలియజేశారు.

తిరుగుబాటు వరం సభ్యులందరు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ఆయన (శ్రీ సాదిక్) నాయకత్వంలో కాశ్మీర్ ప్రజలకు సమర్థవంతమైన నీతివంతమైనపరిపాలన లభ్యంకాదని పేర్కొన్నారు.

రాష్ట్రంలో క్షీణిస్తున్న ప్రమాదకర పరిస్థితి దృష్ట్యా యథార్థ పరిస్థితిని నాయకులకు, ప్రజలకు తెలియజేయడం దేశభక్తులుగా తమ ధర్మమని వారు వివరించారు.

ఏప్రిల్ నుంచి తిరుమల ఎక్స్‌ప్రెస్

విజయవాడ - తిరుపతి మధ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21— ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి విజయవాడ - తిరుపతి మధ్య ఎక్స్‌ప్రెస్ బండిని వారంలో రెండు సార్లు నడిపే ఏర్పాటులో కొత్త టైమ్ టేబిల్ నవరణలు జరిగాయి.

పెద్దు ఎక్స్‌ప్రెస్, పాసింజర్ బళ్ళ వేగాన్ని పెంచడం కొత్త స్లీపర్ కోచీలను ప్రవేశపెట్టడం, సీట్లను పెంచడం, బోగ్గు రైళ్ళను విలపడం వంటి నవరణలు చేయబడినాయి.

తిరుమల ఎక్స్‌ప్రెస్ (87.88 నంబర్లు)కు ఏప్రిల్ నాల్గవ తేదీన విజయవాడలో ప్రారంభోత్సవం జరుగుతుంది.

387 కిలో మీటర్ల దూరాన్ని సుమారు 10 గంటలలో పూర్తి చేస్తుంది.

రైలువేగాన్ని పెంచే ప్రతిపాదన గోల్కొండ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, హౌరా - మద్రాసు మెయిల్, మద్రాసు - హౌరా మెయిల్ బండ్ల విషయంలో చేశారు.

హైదరాబాద్ - వారణాసి మధ్య పాక్షిక ఫ్రీ-టైర్ స్లీపర్‌కోచీని ఏర్పాటు చేస్తారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి సోమవారం వారణాసి నుంచి ఈ రైలు వారంలో ఒక్కసారే బయలుదేరుతుంది

పాలిటెక్నిక్ కోర్సుల పాఠ్య ప్రణాళికలో సవరణ

పరిశీలనకు ఎనిమిది మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 21— పాలిటెక్నిక్ విద్యాసంస్థలలోని సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికను సవరించే విషయాన్ని పరిశీలించే నిమిత్తం సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు కన్వీనరుగా ఎనిమిదిమంది సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించింది.

ఈ కమిటీ తన నివేదికను మూడు నెలలలోగా సమర్పించనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు, ఆంధ్ర యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-వైస్-చాన్సలర్ శ్రీ టి. ఆర్. దాస్ నేడిక్కడ సర్క్యూట్ హౌస్‌వద్ద పత్రికా విలేకరులకు తెలియజేశారు.

సంప్రదాయ కోర్సుల పాఠ్య ప్రణాళిక కడన యాభై ఏండ్లుగా ఎట్టి మార్పు లేకుండా కొనసాగుతున్నదని, ఏ విధమైన కొత్త కోర్సునైనా వాణిజ్యక రంగం సహకారంతో ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం రాష్ట్రాలకు సూచన చేసిందని శ్రీ దాస్ చెప్పారు.

పైన పేర్కొన్న ఎనిమిది మంది సభ్యుల కమిటీలో సివిల్, ఎలక్ట్రికల్ శాఖలకు చెందిన ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు, ఎగ్జిక్, ప్రయివేటు రంగాలకు చెందిన అయిదుగురు పారిశ్రామిక వేత్తలు వుంటారు.

పాలిటెక్నిక్ సంస్థలలో ప్రవేశానికి కనీస అర్హత న్యూ సెకండ్ క్లాస్ లేదా మరొక ఉన్నత పరీక్ష వుండాలాఅనేసమస్యను కూడా ఈ కమిటీ పరిశీలిస్తుంది.

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి కెమికల్ ఇంజనీరింగ్ అనే నూతన కోర్సును ప్రవేశపెట్టవచ్చునని శ్రీ దాస్ వెల్లడించారు.

సాంకేతిక విద్యాశాఖ దక్షిణ ప్రాంతీయ కమిటీ ఆమోదం పొందవలసి వున్న ఈ కోర్సుకు యాభై శాతం వ్యయాన్ని కేంద్రం భరించవచ్చునట.

ఇండో - సోవియెట్ ఒప్పందం కింద అయిదు కొత్త కోర్సులను హైదరాబాద్ పాలిటెక్నిక్‌లో ప్రవేశపెడతారని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ తెలియజేశారు.

ఆ కోర్సులు ఇవి: పవర్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ మెషీన్ ఇంస్ట్రుమెంటేషన్, రేడియో, టెలివిజన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ మెజర్‌మెంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్ కంపోనెంట్ టెక్నాలజీ. ఈ సందర్భంగా ఒక సంవత్సరంపాటు పైన పేర్కొన్న ప్రతి శాఖలో శిక్షణ నిచ్చేందుకు అయిదుగురు నిపుణులను సోవియెట్ యూనియన్ పంపుతుంది.

మాస్కో, బాన్‌ల మధ్య సంబంధాలు

రెండు దేశాల విదేశాంగ మంత్రుల చర్చలు సమాప్తి

మాస్కో, మార్చి 22—సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికో, పశ్చిమ జర్మన్ విదేశాంగ మంత్రి ఎగన్ బార్‌ల రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి జరుపుతున్న చర్చలలో మొదటి దశ నిన్నరాత్రి ముగిసాయి. ఈ చర్చలు తిరిగి మేలో జరపాలని రెండు దేశాలవారు అంగీకరించారు.

సోవియెట్ విదేశాంగ శాఖ కార్యాలయం భవనంలో మూడుగంటలపాటు ఈ చర్చలు జరిగిన అనంతరం పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి బార్ మాట్లాడుతూ, తమ చర్చలు సంతృప్తికరంగా జరిగినవని అన్నారు. అయితే, ఈ చర్చలను వివరించడానికి ఆయన నిరాకరించారు.

రెండు దేశాలు తిరిగి లెనిన్‌గ్రాడ్, లేదా హాంబర్గ్‌లో తిరిగి చర్చలు జరపాలన్నదే ఈ చర్చల ఫలితంగా భావిస్తున్నారు.

పబ్లిక్ వర్క్స్ ఉద్యోగుల వేతనాల సవరణ

హైదరాబాద్, మార్చి 21 — పబ్లిక్ వర్క్స్ శాఖలో వర్క్‌ఛార్జి ఉద్యోగుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి సవరిస్తుంది.

ఈ సంవత్సరం జనవరి ఒకటి నుంచి వేతనాలను అమలులోకి తెచ్చినట్లయితే ఉద్యోగులు మరింతగా సంతోషించి వుండేవారని ప్రభుత్వ ప్రైవర్ల సంఘం పేర్కొన్నది.

ఉద్యోగులకు అదనంగా నెలకు అయిదు రూపాయలు పెరుగుతుంది.

పశ్చిమ బెంగాల్‌లో డిటెన్షన్ చట్టం స్థానే చేయదగు ఏర్పాట్లు

-కేంద్రంతో చర్చలకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, మార్చి 21—

పశ్చిమ బెంగాల్‌లోని సంఘ వ్యతిరేక శక్తులను ఎదుర్కొనడానికి ప్రిజెంటివ్ డిటెన్షన్ స్థానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విషయమై కేంద్ర ప్రభుత్వంలో సంప్రతించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

గతంలో ఏ డి చట్టం క్రింద అరెస్టు చేసిన సంఘ వ్యతిరేక శక్తులందరినీ. గత ఏడాది ఆఖరులో చట్టం గడువు పూర్తి కాగానే బహిష్కరణ ప్రభుత్వం విడుదల చేసింది.

విడుదలైనవారు అనేక ప్రాంతాలలో మరల కల్లోలాలు సృష్టించడానికి సిద్ధపడుతున్నారని అధికార ప్రతినిధి నేడు ఎత్తికల వారికి చెప్పాడు.

రాష్ట్రంలోని రోడీలను దీర్ఘకాలంపాటు డిటెన్షన్‌లో వుంచడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నిశ్చయించింది.

కానిస్టేబుల్ హత్య

కలకత్తా, మార్చి 21— దౌర్జన్యపూరితులైన ఒక గుంపు మారణాయుధాలతో నిన్న జల్పాయిగురి జిల్లాలోని ఒక పోలీస్ నేపనుపై దాడిచేసి అక్కడి పోలీస్ కానిస్టేబుల్‌ను హత్యచేశారు. అంతేగాక, ఇన్‌ఛార్జి ఆఫీసరు, మరొక ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ గుంపు అంతకుముందు స్టేషన్‌లోని రెండు రైళ్ళను, 50 తూటాలను లాక్కుపోయారట. ఈ సందర్భంగా 28 మందిని అరెస్టు చేశారు.

ప్రధాన మంత్రితో గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ, మార్చి 21— పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ధవాన్ నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు. రాష్ట్రపతి పాలనకు దారితీసిన రాష్ట్ర రాజకీయ పరిస్థితిని వీరు విపులంగా సమీక్షించారు.

ఈ సమావేశంలో హోం మంత్రి శ్రీ ధవాన్, మంత్రివర్గం కార్యదర్శి శ్రీ నీలకంఠన్, హోం కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ కూడా పాల్గొన్నారు.

వరంగల్‌లో నీటి సరఫరా అభివృద్ధి

రు 230 వేలు కేటాయింపు

వరంగల్, మార్చి 22— వేసవిలో వరంగల్ పట్టణంలో నీటి సరఫరాను అభివృద్ధి చేసే నిమిత్తం తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి రెండు లక్షల 30 వేల రూపాయలు ఖర్చుచేసారు.

ఈ మొత్తంలో కొత్త బోర్ బావుల నిర్మాణానికి లక్ష రూపాయలు, మిలకాపూర్ ఫాదర్ మరమ్మతులకు ఎనభైవేలు కేటాయిస్తారు.

మిగిలా మొత్తాన్ని పట్టణంలోని ఎగువ ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేసే నిమిత్తం వాటర్ టాంకర్ల కొనుగోలుకు వినియోగిస్తారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

జిల్లా అభివృద్ధి మండలి సమావేశం

వరంగల్, మార్చి 22— మొన్న ఇక్కడ జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షోన్యాసంచేస్తూ తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం కింద 89 గ్రామాల విద్యుద్దీకరణను ముప్పయి లక్షల రూపాయలు ఖర్చు చేశారని, ఈ నెల అంతంలోగా మరొక 27 గ్రామాలను విద్యుద్దీకరణ గావిస్తారని తెలియజేశారు.

రోడ్ల నిమిత్తం ఎనిమిది లక్షలు, పాఠశాల భవన నిర్మాణ కార్యక్రమం కింద ఏడు లక్షలు ఇంతవరకు వెచ్చించినట్టు మైనర్ ఇరిగేషన్ పనులకు లక్ష అరవైవేలు, సామాజిక సంక్షేమ, గిరిజన సంక్షేమ కార్యక్రమాలను రెండు లక్షల డెబ్బైవేలు ఖర్చు చేసినట్టు కలెక్టరు వివరించారు.

వరంగల్ పట్టణంలో నీటికొరత సమస్యను పరిష్కరిస్తూ, మంచినీటి సమగ్ర సరఫరా నిమిత్తం మరిన్ని బోర్ బావుల త్రవ్వకానికి సర్వే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా ప్రజారోగ్యశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీరుకు అధికారులు సూచించాలని అంగీకరించారు.

రేపల్లెలో జూనియర్ కాలేజి ఆడిటోరియం

-నిర్మాణానికి శ్రీ భగవంతరావు విరాళం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రేపల్లె, మార్చి 22—

రేపల్లెలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ చేనేత, సహకార చక్కెర మిల్లుల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు మాట్లాడుతూ, కాలేజి ఆడిటోరియంకు రు. 1116 లు విరాళాన్ని వాగ్దానంచేశారు.

రేపలె తాలూకాలో లోగడ కాలేజీలు లేవని. ఈ సంవత్సరంలో నగరంలో ఒక సీనియర్ కాలేజి, రేపల్లెలో ఒక జూనియర్ కాలేజి కావాలని ఒక జూనియర్ కాలేజి వెనకొల్పబడ్డవని చెప్పారు ఇపికాక రేపల్లెలో ఒక ఓరియంటల్ కళాశాల, టెక్నికల్ స్కూలు ఎంతో అవసరమని, వాటి స్థాపన కొరకై తాలూకా ప్రజలు కృషిచేయాలని అన్నారు అంతేగాక రేపల్లెలోని ప్రభుత్వ అనుపత్రి సౌకర్యాలు పెంపుచేయాలని, ఇప్పుడు వున్న ఎనిపడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా పెంపు చేయడానికి కృషి జరుగుతున్నదని అన్నారు. ఇప్పుడు వున్న ఆసుపత్రికిచుట్టు ప్రహరీగోడనిర్మాణానికి, మరుగు చేయడానికి పనులు జరుగుతున్నవని అంతేకాక ఈ తాలూకాలో మారు గ్రామాలకు రహదారి సౌకర్యాలు జరుగుతున్నాయని. అనంతవరం నుంచి అడివి పాలెంలోకివున్న మోళ్ళగుంటనుండి తుమ్మల వరకు రోడ్లు వేయడానికి కూడా కృషిజరుగుతున్నదని మంత్రి అన్నారు.

వార్షికోత్సవం సభకు గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పేడూరి నాగేశ్వరరావు అధ్యక్షోపన్యాసంలో గత సంవత్సరం గారిపాలెంవద్ద గుంటూరు జిల్లాలో రైతాంగం బాగా దెబ్బతిన్నదని. అయితే, ఈ సమయం కేంద్రం దృష్టికి తీసుకెళ్ళి కేంద్రం సహాయంతో పల్లపు తాలూకాలు అయిన రేపల్లె, బాపట్ల ఇంకా తెనాలి తాలూకాలలో ఎరుగు కాల్వలు తవ్వబడుతున్నాయని అలాగే ఎంటకాల్వలు రోడ్లు సౌకర్యాలు పెంపొందుతున్నాయని అన్నారు. రేపల్లెలోని జూనియర్ కాలేజిని సీనియర్ కాలేజిగా అభివృద్ధి జరుపుకొనుటకు రేపల్లె తాలూకా ప్రజలు కృషి జరపాలని అన్నారు.

రేపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యిడి చెన్నయ్య పోటీలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతి ప్రదానం జరిపారు. ఉదయం కాలేజి ఆవరణలో, రేపల్లె మునిసిపల్ చెయిర్మన్ శ్రీ డాక్టర్ మైనేని శీతారామయ్య జాతీయ పతాకావిష్కరణోత్సవం జరిపారు.

సభా ప్రథమంలో కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. ఆంజనేయ ప్రసాద్ కాలేజి రిపోర్టు నివేదించారు. శ్రీ కుందుర్తి ఆంజనేయులు గారికి కవి సన్మానం జరిగింది. కవిసామ్రాట్ శ్రీ మేరి నరసింహాచార్యులు, శిద్ధాబత్తుని దుర్గయ్య మొదలగువారు ఉన్నారనిరారు. కాలేజి, స్కూలు విద్యార్థులచే నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

శ్రీ పేడూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది

విద్యార్థినీ, విద్యార్థుల విద్యా విషయాలతోపాటు అట పాటలందు, వ్యాయామ క్రీడలందు పరిపూర్ణ శరీరదారుఢ్యమును పెంచుకోవాలని శ్రీ సత్యనారాయణ ఉద్బోధించారు.

ఎదానోపాధ్యాయులు శ్రీ మారినేని నాగేశ్వరరావు స్వాగతం చెప్పారు ట్రస్టు టీచర్లు శ్రీ వి. సూర్యనారాయణ, పి. ఎం. ఆర్ ఆర్సెస్ (లేడీ పి ఇ.టి) విద్యార్థినీ విద్యార్థులచే విన్యాసాలు చేయించారు.

శ్రీ జి. జాన్ స్టీఫెన్‌దాసు వందన సమర్పణచేశారు.

ప్రభుత్వోద్యోగులుగా గ్రామసేవకుల పరిగణన

రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22— గ్రామ సేవకులు, సేవికులను ప్రభుత్వోద్యోగులుగా పరిగణించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

రెండురోజులక్రితం పంచాయతీరాజ్ మంత్రితో ఉద్యోగుల ప్రతినిధులు జరిపిన చర్చలలో ఈ నిర్ణయం గైకొన్నారు.

గ్రామ సేవకులు కూడా ఒకవిధ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు సర్వీసులు, పెన్షన్ పనులు ప్రమోషన్లు కల్పించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

వేతనాల సవరణ విషయంలో విశిష్టమైన హామీలను ఏమీ ఇవ్వలేదని, అయితే అన్ని శాఖలు సిఫారసు చేయడానికి మాత్రం అంగీకరించారని సంఘం అధ్యక్షుడు శ్రీ అనంతరాములు చెప్పారు.

ఆర్.టి.సి. బస్సు డ్రైవరుపై ఆసిడ్

హైదరాబాద్‌లో దుండగుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22 — బంజారా హిల్స్‌లోని పిక్చర్‌హౌస్‌వద్ద మొన్న కొందరు దుండగులు ఆర్. టి. సి. బస్సును నిలిపివేసి డ్రైవరు దుస్తులపై ఆసిడ్ చల్లినట్టు పోలీస్ అధికారులు తెలియజేశారు.

అయితే డ్రైవర్లు, ప్రయాణీకులకు ఎట్టి ప్రమాదం వాటిల్లలేదని, బస్సుకు నష్టం జరగలేదని తెలుస్తున్నది.

చిక్కడపల్లి క్రాస్‌రోడ్స్ వద్ద సత్యగ్రహం చేసిన మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎం. పి. మల్లయ్య. మరి ఎనిమిదిమందిని పోలీసులు అరెస్టుచేశారు.

పశ్చిమ బెంగాల్‌లో పనివారికి ప్రాతినిధ్యం

కేంద్రపాలిత ప్రాంతాలకు ఆరు కొత్త చట్టాలు

ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంఘం

విజయవాడలో మరొక సాహిత్య సంఘం

విజయవాడ, మార్చి 22 — "చైతన్య భారతి" అనే సాహిత్య, సాంస్కృతిక సంస్థ ప్రారంభానికై సన్నాహక సమావేశం శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య అధ్యక్షతన మొన్న ఇక్కడి మాడపటంలో జరిగినది.

కన్వీనరు శ్రీ గుమ్మడి దినకరరావుసంస్థ స్థాపనోద్దేశం సాహిత్యరంగంలో సేవ చేయడమని వివరించారు. అధ్యక్షులు భావికార్యక్రమ స్వరూపాదులను వివరించారు.

ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య. ఉపాధ్యక్షులు: శ్రీ మల్లిక్, శ్రీ సి. వి. డి. వి. ప్రసాద్. కార్యదర్శి: శ్రీ వి. వి. ఎస్. మూర్తి. సహాయ కార్యదర్శి: శ్రీ సత్యవేటి శ్రీకాంత్. కోశాధికారి: శ్రీ ఓడిగల్లు శేషాచార్యులు.

కార్యవర్గ సభ్యులు: సర్వశ్రీ విడవలూరి ఉమారాజేశ్వరరావు, దారా రాధాకృష్ణమూర్తి, గుమ్మడి దినకరరావు.

సామాన్యుడికంటె టీచర్ల స్థితి మెరుగు

శాసనమండలిలో విద్యామంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22 — రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధ్యాయులో సహా తన ఉద్యోగులకు తాను ఇవ్వగలిగిన దానికన్నా ఎక్కువే ముట్టజెప్పుకొంటుని విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న శాసనమండలిలో చెప్పారు.

ఉపాధ్యాయులు రాష్ట్రంలో ఏ యితర సామాన్యుడికన్నా మెరుగ్గానే వున్నారని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల వేతన స్కేళ్ళ సవరణ, ఎస్.జి.టి.ల వేతనాల సమస్యలు మునిసిపల్ పరివారాల సమస్యలపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, మంత్రి శ్రీ నరసింహారావు ఈ విషయం చెప్పారు. సమ్మెలాంటి తీవ్ర చర్యకు దిగవలసిన పరిస్థితులు లేవని మంత్రి అన్నారు.

ఇతర ప్రభుత్వోద్యోగులకన్నా ఉపాధ్యాయులను ఒక ప్రత్యేక వర్గంగా చూడడం జరుగుతుందని, ఉపాధ్యాయులకు అనేక సమస్యలున్నాయని ఆయన అన్నారు. వాళ్ళు బోధించాలి, మరో వైపున తాజా సమాచారంతో జ్ఞాన సముపార్జన చేసుకోవాలని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులకు ప్రకటించిన కొత్త వేతన స్కేళ్ళు కొఠారి కమిషన్ మౌలిక సూత్రాలను అనుసరించే వున్నాయని శ్రీ నరసింహారావు అన్నారు.

ఇందులోవున్న ప్రధానసూత్రం—అంటే క్వాలిఫికేషన్‌ల ఒక ప్రభుత్వోద్యోగిలో పోల్చుకుంటే ఉపాధ్యాయునికి మంచి ప్రారంభవేతనంలభిస్తుందని మంత్రిఅన్నారు.

"వెయిటేజ్" విషయాన్ని ప్రస్తావించి, ఇందులో అసమాన అడువును మోయగల స్థితిలో ప్రభుత్వం లేదని మంత్రి చెప్పారు.

అయితే ఎలాటి పరిష్కారం కుదిరకుండా తిలువులు మూయడం లెన్నాడు. తలుపు తట్టింది చేమకాదు. ఇతర్లు ఎవరైనా తొందరపడి తలుపు తడితే దాన్ని తెరవగల సహనం మాత్రం మాకున్నది"అని శ్రీ నరసింహారావు అన్నారు.

సమ్మెను ఒక సాధనంగా భావించ రాదని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. మార్చి 25న సమ్మెకు దిగవద్దని ఆయన ఆంధ్ర ఉపాధ్యాయులకు, ఎస్. జి. ఓలకు విజ్ఞప్తి చేశారు.

తరువాత మునిసిపల్‌శాఖ మంత్రి శ్రీ చెందు రామానాయుడు, చర్చకు సమాధాన మిస్తూ, మునిసిపల్ పరివారాలకు ప్రభుత్వ వేతన స్కేళ్ళను అమలు జరపడానికి అంగీకరించినదని తెలియచేశారు.

గుడివాడ మునిసిపల్ సిబ్బంది కోర్కెల దినోత్సవం సందర్భంలో ఊరేగింపు దృశ్యం

కొత్త జీతాల కోసం ఉపాధ్యాయుల సమ్మె

ఏజన్సీ ప్రాంతంలో మార్చి 25 నుంచి ప్రారంభం

(ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మార్చి 22 — భద్రాచలం, కొత్తగూడెం, వెంకటాపురం కూనవరం,వర రామచంద్రపురం, బూర్గంపాడులకు చెందిన సమితుల ఉపాధ్యాయులు కొఠారి కమిషన్ జీతాల స్కేళ్ళను అమలుపరచేవరకు నిరవధిక సమ్మెచేయడానికి నిశ్చయించుకొన్నారని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ భద్రయ్య నిన్న తెలియజేశారు.

రెవిన్యూ కాలనీలో ప్రవేశించకుండా డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌చే ఇంజెక్షన్

తెనాలి, మార్చి 22— తెనాలి సివిల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ శ్రీ టి. నాగరాజన్, యస్. ఓ. నం. 81/1. 81/3 స్థలంలో ప్రవేశించకుండా ఇంజెక్షన్ ఆర్డర్ జారీ చేశారు.

ఈ స్థలం రెవిన్యూ శాఖ ఉద్యోగులకు విపేశన స్థలాల క్రింద కేటాయించినట్టు, ఈ నెల 22 వ తేదీన ఈ రెవిన్యూ కాలనీకి శంకుస్థాపనోత్సవం ఆర్.డి.వో. చేయనున్నట్టు తెలుస్తున్నది.

చిలకలూరిపేటలో అగ్నిప్రమాదం

చిలకలూరిపేట, మార్చి 22 సుగాలి కాలనీలో 21 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలు ప్రాంతంలో నిప్పంటుకొని రెండు పూరిళ్లు, ఒక బంకు పంటలలో కాలిపోయాయి. సుమారు రెండువేల రూపాయల నష్టమని అంచనా. అగ్నిమాపకదళం వారు వచ్చి మంటలు అదుపులోకి తెచ్చినారు.

ప్రతి సంవత్సరం ఇక్కడ అగ్నిప్రమాదాలు జరుగుటవలన ఎక్కువగా పొగాకు కంపెనీలు, వ్యాపార సంస్థలు వుండుటవలన ఇక్కడ ఫైరుస్టేషన్‌ను నెలకొల్పాలని పుర ప్రముఖులు కోరుతున్నారు.

వివాహ మహోత్సవాలు

పంటాడ, మార్చి 22 — కృష్ణా జిల్లా మంటాడకు చెందిన ప్రముఖులు డాక్టరు పోలాని సిద్ధయ్య తృతీయ కుమార్తె సౌభాగ్యవతి విజయలక్ష్మికి, నిడుమోలుకు చెందిన శ్రీ పాశం బాబూరావు సోదరుడు చిరంజీవి సుబ్రహ్మణ్యరావుకు 14 వ తేదీ రాత్రి, డాక్టర్ పోలాని సిద్ధయ్య చతుర్థ పుత్రిక సౌభాగ్యవతి సరళ కుమారికి, రాయవరంకి చెందిన శ్రీ గోపిశెట్టి రాములు కుమార్తు చిరంజీవి సుబ్బారావుకు 14 వ తేదీ రాత్రి కన్యాదాన స్వీకారంతో వివాహ మహోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. పెక్కుమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

* * * *

రేపల్లె, మార్చి 21— రేపల్లె పురపాలక సంఘ చైర్మన్ డాక్టర్ పైనేని శీతారామయ్య ప్రథమ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సుశాత లక్ష్మీకుమారిని రేపల్లె తాలూకా సమితిమధ్య కాపురస్తులు శ్రీ నర్రా రాజబాబయ్యగారి తృతీయ కుమారుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు ఇచ్చి రేపల్లెలో తన స్వగృహమందు వివాహం వైభవంగా ఇటీవల జరిపారు. ఈ వివాహానికి ఆంధ్రప్రదేశ్ చక్కెర మిల్లులు, చేనేత మంత్రి శ్రీ అనగాని భగవంతరావు, గుంటూరుజిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు, రేపల్లె శాసనసభ్యులు శ్రీ దుడం చెన్నయ్య పలువురు అధికార, అనధికార ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

హైకోర్టు న్యాయవాదుల సంఘం నివేదిక

హౌసింగ్ బోర్డుపై న్యాయమూర్తి తీర్పు సమస్యపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22— హైకోర్టు న్యాయవాదుల సంఘం నియమించినకమిటీ, సంఘం జనరల్ బాడీకి తన నివేదికను సమర్పించింది.

కొన్ని వత్రికలలో వచ్చినట్లుగా, హౌసింగ్ బోర్డుపై న్యాయమూర్తి శ్రీ కొండయ్య యిచ్చిన తీర్పు రాజకీయపేత్తడి యిచ్చినది కాదని ఆ కమిటీ అభిప్రాయపడింది. రాజకీయ వేత్తల ఉపన్యాసాలు, సామర్థ్యాన్ని, గుణగణాలను న్యాయమూర్తి శంకించలేదని అందులో చెప్పారు.

ఈ విషయమై కొన్ని స్థానాలలో వ్యక్తమైన ఆందోళనకు సరైన ఆధారం లేదనీ, విశ్వాసికి అలాటి ఆందోళనకు భయపడి అవసరమే లేదని కమిటీ అభిప్రాయపడింది.

లాయర్లు, డాక్టర్లు, యింజనీర్లు, ప్రొఫెసర్లు, వ్యాపారస్తులు, వ్యవసాయదార్లు లాటి వివిధ, వృత్తులకు చెందిన లెవిలేటరు శక్తి సామర్థ్యాలుగల వ్యక్తులను దృష్టిలో పెట్టుకోరుండా, పట్టబద్రమైన సంస్థలను కేవలం రాజకీయపేత్తలను ఎన్నికచేసే ప్రభుత్వ ధోరణి గర్హనీయమనే శ్రీ కొండయ్య చెప్పారని కమిటీ అభిప్రాయపడింది.

శ్రీనేదునూరి గంగాధరం మృతికి సంతాపం

తెనాలి, మార్చి 22— తెనాలి సాహితీ సమితి తరపున శ్రీ నేదునూరి గంగాధరం మృతికి సంతాప సభ జరిగింది. రెండు నిమిషాల నేపు మౌనం పాటించారు. సమితి కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. గోపాల కృష్ణ మాచార్యులు మాట్లాడుతూ జానపద వాఙ్మయంలో ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు. శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ ఎ. శ్రీనివాసరావు, శ్రీ టి. అనంతదాసు ప్రభృతులు ప్రసంగించారు.

గుంటూరులో మూతపడ్డ పొగాకు కంపెనీలు

అసెంబ్లీలో కార్మిక మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి22—గత తుపాను వల్ల గుంటూరులో పొగాకు దెబ్బతిని నేషనల్ టుబాకో కంపెనీ మరొకొన్ని సంస్థలు మూతపడవలసి వచ్చినవని, తిరిగి తెరిచేందుకు వాటిపై పత్తిడి తేవడం జరుగుతున్నదని కార్మిక శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి శాసనసభలో అన్నారు.

పూర్తి సీజన్ వరకు కాస్సా కొంత కాలమైన తెరవవుంచేటట్టుగాకూడా చూస్తున్నామని మంత్రి చెప్పారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ జి. వెంకటరెడ్డి తీసుకువచ్చిన సావధాన తీర్మానానికి కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి సమాధానం చెబుతూ అలా అన్నారు.

నేషనల్ టుబాకో కంపెనీని మూసివేసినందువల్ల మూడువేల మంది కార్మికులకు పనులు లేకుండా పోయినాయని తెలియజేశారు.

కంపెనీలను మూసివేసే ముందు ప్రభుత్వానికి తెలియజేయాలని, అప్పుడు ప్రభుత్వం కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని శ్రీ వెంకటరెడ్డి సూచించారు.

హిందూ కళాశాల హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థుల వార్షిక క్రీడోత్సవాలు

బందరు, మార్చి 22— స్థానిక హిందూ కళాశాల, హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థుల వార్షిక క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరామం అధ్యక్షత వహిస్తూ మాటిమాటికి విద్యా విధానంలో ప్రభుత్వం మార్పులు తీసుకువస్తున్నందువల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాలక వర్గాలలో విసుక్కుపాటు పేరుకుపోతున్నదని, అశాంతి ఏర్పడినదని అన్నారు.

ప్రధానాచార్యులు శ్రీ అడ్డేల్లి లక్ష్మణ స్వామి వార్షిక నివేదికను సమర్పించారు. పరీక్షలలో ఉన్నత ప్రమాణాలనందుకున్న విజేత విద్యార్థులకు డాక్టర్ పి. హనుమంతరావు, క్రీడోత్సవాలలో విజేతలకు శ్రీ కోనూరి నారాయణరావు, నాటక పోటీలలో విజేతలకు శ్రీ పిడియాల చంద్రశేఖరరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ దైతా శ్రీరాములు వందలు విద్యార్థులకు ఆశీర్వచనాలు పలికారు.

శ్రీ ఆర్. శివరామకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

బందరులో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మహాసభలు

బందరు, మార్చి 22— ఏప్రిల్ మొదటి వారంలో (అధికార) రాష్ట్ర యువజన కాంగ్రెసు సభ్యుల మహాసభలు ఇక్కడ నిర్వహించి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు రూపొందించి అమలు జరిపే విషయంలో సూచనలు, శిక్షణలు యిచ్చే నిమిత్తం ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ పన్నాల వెంకటేశ్వరరావు తెలియజేస్తున్నారు.

విద్యార్థుల శ్రమదానంతో క్రీడాస్థలం నిర్మాణం

బందరు, మార్చి 22— స్థానిక జాతీయ కాలేజీ విద్యార్థుల సాంఘిక సేవాదళం 20 రోజుల శ్రమదానంలో క్రీడా స్థలమును రూపొందించుకున్నారు.

పిఠాపురం క్రీడలకు ఎదురు క్రీడాకారుడు శ్రీ బొర్రా వెంకటస్వామి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ లింగాలపాటి శ్రీధరం నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. వెంకట్రమ్మ వందనసమర్పణం చేశారు.

బందరు మిఠాయి వర్తక సంఘం సమావేశం

బందరు, మార్చి 22— స్థానిక బృందావనపురం మిఠాయి వర్తక సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ శిష్టాల్లా రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగినది.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ బి. వి. గురుమూర్తి ఆకస్మిక మృతికి సంతాప తీర్మానం చేశారు.

నూతన సంవత్సర ఎన్నికలలో అధ్యక్షుడుగా శ్రీ శిష్టాల్లా రామకృష్ణయ్య, ఉపాధ్యక్షుడుగా పిడిమర్రి శివయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ శిష్టాల్లా సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ పిడియాల సత్యరారాయణ, కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా శ్రీయుతులు గుడిసేవ సూర్యనారాయణ, వేమ నాంచారయ్య, దాసరి రత్తయ్య, లల్లారాం సేట్, కొల్లు సుబ్బారావు, పిడియాల గున్నాంతం, పొట్టూరి పుల్లయ్య గార్లు ఎన్నికైనారు.

బందరు రోటరీ క్లబ్బు సమావేశం

బందరు, మార్చి 22 — స్థానిక రోటరీ క్లబ్ సభ్యుల సమావేశం శ్రీ పురాణం రామకృష్ణశాస్త్రి అధ్యక్షతన 19 వ తేదీన పురమందిరంలో జరిగినది.

గ్రేట్ ఓరియంటల్ సర్కస్ కళాకారుడైన ప్రొఫెసర్ దాలిపర్తి కేశవరావు, ప్రొఫెసర్ మహేశ్వరరాయగార్లు ముఖ్య అతిథులుగా వచ్చారు. సర్కస్ ప్రధాన విషయాలను, క్వారా జంతువుల, వన్య మృగములను మచ్చికచేసుకొనే విధానాలపై వివరిస్తూ ప్రసంగించారు.

"సభ్యులు ఒకరిని ఒకరు పూర్తి పేరుతో సంబోధించాలి"

అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ రూలింగ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, మార్చి 22-"సభ్యులు ఇతర సభ్యులను పిలిచేటప్పుడు పూర్తి పేరుతో పిలవాలి. సంక్షిప్త నామాలతో పిలవడం తప్పు" అని డిప్యూటీ స్పీకర్ నిన్న రాష్ట్ర శాసనసభలో రూలింగ్ ఇచ్చారు.

మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రిని శ్రీ కొండా లక్ష్మణ్ "చందు మహారాజ్" అని సంబోధించడం పట్ల శ్రీ చప్పిడి చెంగయ్య అభ్యంతరం తెలుపగా శ్రీ వాసుదేవనాయక్ ఈ రూలింగ్ ఇచ్చారు.

శ్రీ చెంగయ్య పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెస్తూ, అటువంటి సంబోధనలు బాధాకరంగా వుంటాయని అన్నారు. అందుకు ముందు రోజు శ్రీ బద్రీవిశాల్‌పిట్టి "చెందు మహారాజ్" అని సంబోధించిన విషయం ఆయన గుర్తుచేశారు.

"మహారాజ్" అనేమాట తెలంగాణా ప్రాంతంలో గౌరవార్థంగా వాడతారని అందువల్ల అలా పిలిచేటం అగౌరవపరచడం కాదని శ్రీ కొండా లక్ష్మణ్ సమర్థించుకొనడానికి ప్రయత్నించారు.

శ్రీ పాలవెల్లి చుట్టూ తూ శ్రీ లక్ష్మణ్ "చెందు రామానాయుడు మహారాజ్" అని పిలవడ్డుగదా అని అన్నారు.

అప్పుడు శ్రీ నాయక్ పై రూలింగ్ ఇచ్చారు.

చేనేత పరివారాల నిరుద్యోగ సమస్య

పరిశీలనకు ఉన్నతస్థాయి సమావేశం జరగవచ్చునట

హైదరాబాద్, మార్చి 22—చేనేత పరివారాల నిరుద్యోగ సమస్య గురించి, వారి ఇబ్బందుల గురించి చర్చించే నిమిత్తం ఒక ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించనున్నది.

ఈ సమావేశం కేంద్ర వాణిజ్య శాఖ ఆధ్వర్యాన జరుగుతుంది. దక్షిణ రాష్ట్రాలు అన్ని పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తారట.

శ్రీ అక్కల కోటయ్య నాయకత్వాన తనను కలుసుకున్న ప్రతినిధి వర్గానికి ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి ఈ విషయం చెప్పినట్టు తెలుస్తున్నది.

అట్టి సమావేశం ఏర్పాటుచేయాలని శ్రీ కోటయ్య సూచించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీ యు టు బి. పీరభద్రరావు, కె. బసవరాజు, అల్లికదిన పీరభద్రం ప్రభృతులు వున్నారు.

సి.సి.డబ్ల్యు.డి; హైదరాబాద్

హైదరాబాద్ వద్ద నేషనల్ పోలీసు అకాడెమి నిర్మాణము, S. II. అతిథి గృహం భవన నిర్మాణము చేయుటకు నీలు చేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్, సెంట్రల్ డివిజన్ నెం. 1, సి.పి.డబ్ల్యు.డి. సుల్తాన్ బజార్, హైదరాబాద్-1 వారిచే 9-4-70 వరకు కొనబడు చున్నవి. ఎస్టిమేటు విలువ రు. 3,95,201/- టెండరు ఫారము ఖరీదు రు.15/-. ఇంత వివరములు 18-3-70 లేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 635 (1625)/69.

శ్రీ శారద నాటక కళా పరిషత్తు

శ్రీ కాళహస్తి

శ్రీ శారద నాటక కళాపరిషత్తు ఆధ్వర్యమున మే నెల 21 వ తారీఖునుండి నాటక, నాటక పోటీలు నిర్వహింపబడును. ప్రథమ బహుమతి పొందిన నాటక సంస్థలకు నగదు బహుమతులు. రౌలింగ్ కప్పులు, రాత్రిపోక టార్చిలలో నాటక దృశ్యములు. దరఖాస్తు ఫారములు సెక్రటరీ, శ్రీ శారద నాటక కళాపరిషత్, శ్రీకాళహస్తి నుండి పొందవచ్చును. ఇట్లు,

(సం) బి. సి. రామకృష్ణయ్య, సెక్రటరీ.

జిల్లా పరిషత్—కృష్ణా

ది. 18—3—70 న ప్రకటించబడిన నిబంధనలకు లోబడి ఈ దిగువ తెలిపిన ఉద్యోగములలో పని చేయుటకు అర్హతలుగల అభ్యర్థుల నుంచి ది 31—3—70 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

వ. నెం.	ఉద్యోగము యొక్క పేరు	జీతం స్కేలు	వయోపరిమితి 1-1-70నాటికి	విద్యార్హతలు	సుమారు ఖాళీసంఖ్య
1	2	3	4	5	6
1.	లోయరు డివిజను గుమస్తాలు	90-4-130-6-160	18—30 సం. ల మధ్య	ఎస్.ఎస్.ఎల్.సి.లేదా దానికి సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులై యుండవలెను	10
2.	పేష్కారులు	65-2½-95	1-7-69 నాటికి 26 సం. ములు నిండి యుండరాదు	డిటో	100

లోగడ ప్రకటించిన పేష్కార్ పోస్టులకు దరఖాస్తులు పెట్టిన అభ్యర్థులు మరల పెట్టనవసరములేదు. ఎస్. ఎస్. ఎల్. సి. ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి గవర్నమెంటువారి ఉత్తర్వులకు లోబడి పేష్కార్ పోస్టులకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ది. 19-8-64 లేదీన గాక తరవాతగాని, కృష్ణాజిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే ఎంప్లాయిమెంట్ చేయబడి మరియు డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ వారికి పేష్కార్ పోస్టులు ఎన్నికకు దరఖాస్తు పెట్టని వారుకూడా సదరుపోస్టులకు దరఖాస్తులు పంపుకొనవలయును.

(సం) సి. వి. సుబ్బయ్య, కార్యదర్శి.

భీమవరం మునిసిపాలిటీ

ప్రకటన

భీమవరం మునిసిపాలిటీ 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము సంబంధి సెక్షను 114 నుసరించి భీమవరం పురపాలక సంఘ సరిహద్దుల లోపల సెక్షను 114లో వివరించబడిన కమిషనుగారిచే ఎడ్వర్‌టైజుమెంటులపై ది. 22-4-1968వ తేదీ పశ్చిమగోదావరి జిల్లా గెజిట్‌లో ప్రకటించిన రేట్లప్రకారము విధింపుగాక, అడ్వర్‌టైజుమెంటు టాక్సును ది 26-11-61వ తేదీ నెం. 899 M A. ప్రభుత్వ ఉత్తర్వులలో కొన్ని అంశములపై కొత్తగా విధించిన గరిష్ఠ రేట్ల ప్రకారము విధించుటకు ది. 11-3-70వ తేదీ నెం. 466వ తీర్మానములో అంగీకరించియున్నారని ఇందు మూలమున సదరు చట్టమునందిలి సెక్షను 81 ప్రకారము తెలియచేయబడినది.

ఇందుకు సంబంధించినవారు ఈ ప్రకటన తేదీ లగాయితు నెలరోజుల లోపల వారి అభ్యంతరములు లేక అక్షేపణలుగాని మునిసిపల్ అధికారు చేతులగాన సమర్పించినచో పురపాలక సంఘమువారిచే పరిశీలింపబడునని ఇందుమూలమున ప్రచురింపబడినది.

అనుబంధము

పత్రికల ద్వారా ప్రకటించబడు అడ్వర్‌టైజుమెంట్లు కాక ఇతర అడ్వర్‌టైజుమెంటులకు విధించు రేటు.

వరుస నెం.	అడ్వర్‌టైజుమెంటు వివరము	రేటు రు.
1.	రంగుని, రంగులేని సైడులు, సైడు 15	సంవత్సరానికి 36/-
2	ఫ్రయిలరు పిలింలతోనూ చిన్న పిలింలు 150 మీ. పొడవు వరకు	సంవత్సరానికి 96/-
	DO. 150 మీ. దాటి 300 మీ. వరకు	సంవత్సరానికి 192/-
	DO. 300 మీ. పైన ప్రతి 150 మీటర్లకు	సంవత్సరానికి 32/-

18-3-70 (సం) పి. జి. శ్రీరాములు, సెక్రటరీ.

విజయవాడలో

(అటవీశాఖ)

సామిల్లు డివిజను రాజమండ్రి.

1. సామిల్లు డివిజను కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి రాజమండ్రి (రూరలు) రహేశ్వరం కలప డిపోలో నిల్వయుంచబడిన సుమారు 900 ఘ॥మీ॥ మాదుజాతి కలప లాట్లవారీగాను, మరియు సామిల్లులో యుంచబడిన 1,000 ఘ॥మీ॥ మాదుజాతి సైజులు ఉదయం 10 గంటలకు ఈ దిగువ ఉపహరించబడిన తేదీలలో అవసరమైనచో మరునటి రోజులలో జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి వారిచే గాని వారి యనుమతి పొందిన మరొకరిచే గాని వేలం వేయబడును.

2. వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వం రు. 300/— ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారు అయినచో మరియొక లాటు వాడవలసిన లాటుకు రు. 300/— ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతుగాక పాటమొత్తంలో 1/10 వ వంతు సొమ్ము చెల్లించవలెను. వాట సొమ్ము ధరావతుకు మించినచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వారను చేయబడును. మొత్తము వాట సొమ్ముపై సేల్సుటాక్సు వెంటనే కట్టవలెను. ఇతర వరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, రాజమండ్రి, సామిల్లు డివిజను లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపో రాజమండ్రిలో గాని తెలుసుకొనవచ్చును.

(సం.) ఎ. హెచ్. మూస్వీ, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజను, రాజమండ్రి.

గవర్నమెంటు టింబర్ డిపో, రాజమండ్రి. 23—3—70, గవర్నమెంటు సామిల్లు, రాజమండ్రి, 23—3—70 మరియు 30—3—70.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

మజిమేశ్వరం గ్రామ పంచాయతీ

కృష్ణా జిల్లా బందరు తాలూకా మజిమేశ్వరం గ్రామ పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణము రు. 11,500/-లు విలువల ఎస్టిమేటు పని పూర్తిచేయుటకు 23-3-70 తేదీ మధ్యాహ్నము 3 గంటలకు పంచాయతీ సర్పంచ్ గారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఒకరిచేగాని రిజిష్టరు కాంట్రాక్టరుల వద్దనుండి సీల్డు టెండర్లు స్వీకరించబడునని యు దాఖలు కాబడ్డ టెండర్లు అదే తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు పంచాయతీ ఆఫీసులో తెరవబడునని యు ఇందు మూలముగా ప్రకటించబడినది. టెండరు ధరావతు రు.300/-లు. మిగతా వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

రామపురెడ్డి వాండ్రంగారావు, సర్పంచ్.

తుమ్మచెట్లు వేలంపాట నోటీసు

వట్టిచెరుకూరు గ్రామ పంచాయితి

Roc. No. 224/69

గుంటూరు తాలూకా వట్టిచెరుకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో గల D. No. 241 గల గ్రామ పంచనీటివెన్నులో సుమారు 515 పెద్ద చెట్లు మరియు 611 చిన్నచెట్లు 28.3.70 శనివారము సాయంత్రము గం 4 లకు వట్టిచెరుకూరు గ్రామ పంచాయితీ ఆఫీసువద్ద శ్రీ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సమక్షములో బహిరంగ వేలంపాట జరపబడును. ఇతర వివరములు కావలసినవారు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును. పాటలో పాల్గొనదలచినవారు రు 500/-లు డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

(Sd) పి. సాంబశివరావు B A., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ది. 17-3-70



ఆరు వారాలలో అత్యధికమైన దిగుబడి నిచ్చే కృత్రిమ మొక్కజొన్న. దీన్ని హైదరాబాద్‌లోని అఖిల భారత వాణిజ్యపర ప్రదర్శనలో ప్రదర్శించిన కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారికి ప్రథమ బహుమతి లభించింది

కోరమాండల్ సంస్థకు ప్రథమ బహుమతి

వాణిజ్యపర ప్రదర్శన ఎరువుల విభాగంలో

సికిందరాబాద్, మార్చి 22— ఇక్కడి జరిగిన అఖిలభారత వాణిజ్యపర ప్రదర్శనలో మొదటి వరం ప్రదర్శన విభాగంలో ప్రథమ బహుమతిని కోరమాండల్ ఎరువుల సంస్థ వరుసగా మూడవసారి గెల్చుకొన్నది.

మొక్కజొన్న' బెండ. అధిక రాలుబడి వరిపైరుపట్ల గ్రోమోర్ ఎరువుల సమకూర్చడంవల్ల వచ్చిన ఫలితాలను ఈ ప్రదర్శనలో చూపించారు.

బహుమతి ప్రదానోత్సవ సభలో సరిఫికెటును, పతకాన్ని కోరమాండల్ ఎరువుల సంస్థ తరపున సీనియర్ అడ్వర్‌టైజింగ్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. రావు స్వీకరించారు.

అఖిల భారత నాటికల పోటీలు

హైదరాబాద్, మార్చి 22— కేంద్ర ప్రభుత్వ ప్రసార శాఖకు చెందిన గేయ—నాటక విభాగం వారు. బెంగళూరులో 13 వ అఖిల భారత నాటిక పోటీలు మే నెలలో నిర్వహింపదలచారు.

ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఆహ్వానం పంపబడింది.

ఈ పోటీలలో పాల్గొనడానికి ఒక నాటక సమాజాన్ని ఎన్నికచేసేందుకు విజయవాడ, హైదరాబాద్, కడపలలో పేరే నాటకాలను చూచి ఎన్నికచేయడానికి ఒక సెలెక్షన్ కమిటీని నియమించారు. తేదీలు తరువాత తెలియజేయబడతాయి.

ఈ నాటక పోటీల్లో పాల్గొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ జనసంబంధ డైరెక్టరుకు తమ ఎంట్రీ ఫారములను మార్చి 31 వ తేదీలోపున పంపుకోవచ్చును. ఎవరి ఖర్చులు వారే భరించుకోవలెను.

పోటీల్లో పాల్గొనదలచినవారు. నాటకం రెండు కాపీలను, కళాకారుల ఫొటోలను, ఎంట్రీ ఫారాలను పంపవలెను.

ఆకాశవాణి

మంగళవారం మార్చి 24

విజయవాడ

(357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వయోలిన్. 8.15 ఆంగ్లంలో వార్తలు,

మార్కెటింగ్ కమిటీల సభ్యుల నియామకంలో అవకతవకలు

తుని మార్కెటింగ్ సంఘంతోసహా నాల్గు కమిటీలను రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 22— తుని, తాడేపల్లిగూడెం, ఏలూరు, నరసాపురం మార్కెటింగ్ సంఘాలకు ప్రభుత్వం నామినేట్ చేసిన సభ్యుల సభ్యత్వాలను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది.

ఈ తీర్పు చెబుతూ హైకోర్టు డివిజన్ బెంచి రాష్ట్రంలోని మార్కెటింగ్ కమిటీలకు సభ్యులను నియమించే సందర్భంలో ప్రభుత్వం శాసనసభ నిర్ణయాలను వరుసగా నిర్లక్ష్యం చేస్తున్నట్టు కనబడుతున్నదని వ్యాఖ్యానించింది.

తుని, నరసాపురం, ఏలూరు, తాడేపల్లిగూడెం మార్కెటింగ్ సంఘాలకు సభ్యుల నియామకం జరిపే సందర్భంలో చట్టంలో వున్న నిరంగా ప్రభుత్వం మార్కెటింగ్ డైరెక్టర్‌తో సంప్రతింద లేదని తీర్పులో చెప్పారు.

మార్కెటింగ్ సంఘాలకు నియామకాలను పనాలచేస్తూ వచ్చిన రిట్ పిటిషన్స్‌కు ఈ డివిజన్ బెంచిలోని న్యాయమూర్తులు శ్రీ చిన్నప్ప రెడ్డి శ్రీ కె.మాధవ రెడ్డి అనుమతి నిచ్చారు.

తుని మార్కెటింగ్ సంఘానికి ఫిబ్రవరి 12 న జరిపిన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక చెల్లనేరదని కూడా న్యాయమూర్తులు తమ తీర్పులో ప్రకటించారు. కమిటీలో నిబంధనకు తప్ప మిగిలిన సభ్యులు యావన్మంది ఎన్నిక లేదా నియామకం చట్ట విరుద్ధంగా వున్నందున రద్దు అయినవని, అందువల్ల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక కూడా రద్దు అయినట్టే నని తెలిపారు.

తుని సంఘంలో సభ్యులుగా నియమితులైన ప్రతివాదులు నాలుగు నుండి 15 వరకు సభ్యుల నియామకాలు రద్దుచేస్తూ తీర్పు చెప్పారు. 14 వ ప్రతివాది ఎన్నిక కూడా రద్దు అయినట్టు ప్రకటించారు.

"కోర్టుకు సమర్పించిన పైళ్ళను పరిశీలించగా వ్యవసాయ మంత్రి నాలుగు నుంచి 15 ప్రతివాదులను తుని కమిటీ సభ్యులుగా నియమించినట్టు తెలుస్తున్నది. కాని, డైరెక్టర్ సిఫార్సులను నిర్లక్ష్యం చేసి ఏ సూత్రంపై మంత్రి వీరిని నియమించారో అర్థంకావడం లేదు" అని న్యాయమూర్తులు తీర్పులో పేర్కొన్నారు.

"తుని మార్కెటింగ్ కమిటీ సభ్యులను చెయిర్మన్, వైస్-చెయిర్మన్ ఎన్నికల నిమిత్తం ఫిబ్రవరి 12 న సమావేశపరచడం అనుమానాలకు తావిస్తున్నది. కమిటీ సభ్యుల నియామకం విషయంలో ఏదీ చట్ట నిబంధనల మేరకు జరగలేదు" అని అన్నారు.

తుని మార్కెటింగ్ కమిటీ ఎన్నికలో చెయిర్మన్‌గా ఎన్నిక కావాలని సంచాయతీ శాఖ మంత్రి సోదరుడు యత్నించినట్టు పిటిషనర్లు వాదించారు.

ఈ విషయమై తీర్పులో ఇలా వ్రాస్తానిం టారు :

"తుని మార్కెటింగ్ కమిటీ నిర్మాణంలోను, దాని చెయిర్మన్, వైస్ చెయిర్మన్ ఎన్నిక విషయంలోను దర్యాప తీసుకొనడంలో పిటిషనర్లు ఆరోపించినట్టు రాజకీయ పలుకుబడి ఎక్కువ చేసినట్టు కనబడుతున్నది."

కేంద్రానికి తమిళనాడు శ్రీముఖం

న్యూఢిల్లీ, మార్చి 22— సేలంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయమై కేంద్రప్రభుత్వం తుదిసారిగా జిల్చిరంగా జేల్చి చెప్పకపోతే, తమిళనాడు ప్రభుత్వం నార్థన పంచవర్ష ప్రణాళికను అనుమతించబడిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి విన్న జాతీయాభివృద్ధి సమితి సమావేశంలో మాటాడుతూ కేంద్రాన్ని హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి అధికారాలు చెలాయిస్తున్న రాజ్యాంగంలోని కంకరెంట్ జాబితాను రద్దు చేయాలని కూడా ఆయన కోరారు.

విద్య, వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల రంగాలపై కేంద్ర ప్రభుత్వం అధికారం వుండినవసరంలేదని, రాష్ట్ర ప్రభుత్వాలే ఆ విషయాలు చూసుకోవాలని ఆయన చెప్పారు.

వెనుకబడిన తెగల సంక్షేమానికి కేటాయించిన నిధులు

ఏమాత్రం సరిపోవని అసెంబ్లీలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22— వెనుకబడిన తెగల, కులాల సంక్షేమానికి, శ్రీజనాభ్యుదయానికి ప్రభుత్వం కేటాయించిన సొమ్ము సరిపోదని, ఆ ఎద్దుపై విన్న అసెంబ్లీలో జరిగిన చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

సబ్సిడీ హాస్టళ్లలోను, ప్రభుత్వ హాస్టల్ లోను జరుగుతున్న అవకతవకలపై విచారణ సంఘాన్ని వేయాలని కూడా పలువురు సభ్యులు సూచించారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకాలను ఏర్పాటుచేసి, హరిజనులకు ప్రత్యేకంగా కేటాయించాలని శ్రీ వి. సి. కేశవరావు (ప్రతిపక్ష కాంగ్రెస్) చర్చను ప్రారంభిస్తూ పేర్కొన్నారు. ఇంజనీరింగ్, వైద్య కళాశాలలో తప్ప ఇంకా కళాశాలలలో హరిజనులకు సీట్లు కేటాయింపు పరిశీలించడంలేదని అన్నారు.

శ్రీ రత్నసభాపతి (స్వతంత్ర) మాట్లాడుతూ, శ్రీ సంక్షేమశాఖలో ఉద్యోగులుగా శ్రీజనే నియమించాలని, ఇంకా శాఖల నుంచి ఈ శాఖకు తీసుకొని రాకూడదని చెప్పారు.

హరిజనులకు భూములు కేటాయింపుతో పాటు ఋణాలు ఇవ్వాలని శ్రీ వి. ఇబ్రహీమ్ (మితవాద కమ్యూనిస్టు) సూచించగా, రామచంద్రపురం తిండాలవారికి ఇళ్ళు గాని, స్కూలు భవనాలుగాని లేవని శ్రీ కొత్త వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) చెప్పారు.

సబ్సిడీ హాస్టళ్లకు భవన నిర్మాణానికి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ చప్పిడి వెంగయ్య (ఇండిపెండెంటు) సూచించారు.

ప్రతి హాస్టల్లో ఎంతమంది విద్యార్థులున్నారో తెలుసుకొనేందుకు కేంద్ర నేర పరిశోధక సంస్థ విచారణ జరిపించాలని, మెడుపు పరిశీలన జరపాలని, శ్రీ చప్పిడి వెంగయ్య చేసిన సూచనను శ్రీ రావిపాటి మహానంద (జనకాంగ్రెస్), శ్రీ రేపాల సుబ్బరామశేషయ్య (శ్రేష్ఠి (కాంగ్రెస్), శ్రీ మణిక్ రావు (టి.యు.ఎఫ్.) బలపరిచారు.

గ్రామ నేనికలను పంచాయతీరాజ్ అధీనంలో నుంచి తీసివేసి, శ్రీ సంక్షేమ శాఖ క్రిందకు తీసుకొనిరావాలని శ్రీ చప్పిడి వెంగయ్య సూచించారు.

కలకత్తా కిడ్డర్‌పూర్ ప్రాంతంలో ఇటీవల లారీతో ప్రయివేట్ కారు ఢీ కొన్నందువల్ల నలుగు వంక్తులు మరణించినట్టు కలకత్తా వార్త.

క్రీడాభిరామం

క్రీడాభిరామం

వాడేకర్, సర్దేశాయ్‌ల బ్యాటింగ్ ప్రతిభ

రంజీ ట్రోఫీ సెమీఫైనల్స్‌లో బొంబాయి జట్టుచే నాలుగు వికెట్లకు 266 పరుగులు

జైపూర్ మ్యాచ్‌లో బెంగాల్ జట్టుపై ఇన్నింగ్స్ తేడాతో రాజస్థాన్ జట్టు విజయం

బొంబాయి, మార్చి 22— మైసూరు జట్టుతో రంజీట్రోఫీ సెమీ ఫైనల్స్ మ్యాచి ఆడుతున్న బొంబాయి జట్టు అద్వితీయమైన బ్యాటింగ్ ద్వారా తన ప్రతిభను నిరూపించుకున్నది. మొదటి ఇన్నింగ్స్‌లో 309 పరుగులు చేసిన మైసూరుజట్టుకి సమాధానంగా వారు నాలుగు వికెట్లకు 266 పరుగులు చేశారు.

లోగడ అనుకొంటున్నట్టుగానే బొంబాయి సాధించిన పరుగులకు పూర్తి కారకులు బ్యాట్స్‌మెన్ అశోక్ మన్‌కడ్ (60), అజిత్ వాడేకర్ (91), సర్దేశాయి (85) లు.

వీరు మైసూరు బౌలర్స్‌ను అత్యంత సౌలభ్యంతో ఎదుర్కొన్నారు.

మైసూరు జట్టు దురదృష్టవశాత్తు మధ్యాహ్నంనుంచి స్పిన్నర్ ప్రసన్న కాలికి తగిలిన దెబ్బవల్ల ఆటలో పాల్గొనలేకపోయారు.

అంతకుముందు మైసూరు జట్టు వరుగులు చేసి అంతా అవుటయారు.

మైసూరు జట్టు అంతమాత్రం స్కోరు చేయడానికి ప్రధాన కారకులు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కీర్మణి. ఇరవు 200 నిమిషాలలో 14 బౌండరీలలో 75 పరుగులు చేశారు.

బొంబాయి ఇన్నింగ్స్ గవాస్కర్, అశోక్ మన్‌కడ్ ప్రారంభించారు. గవాస్కర్ స్కోరు చేయకుండానే అవుటయినారు.

అనంతరం మన్‌కడ్‌తో వాడేకర్ కలిశారు. వీరిద్దరు కలసి రెండవ వికెట్టుకు 125 పరుగులు చేశారు. మన్‌కడ్ వ్యక్తిగత స్కోరు 60. అనంతరం వచ్చిన సర్దేశాయి 85 పరుగులు చేసి ఇంకా బ్యాటింగ్ కొనసాగిస్తున్నారు.

విన్న రెండవ రోజు ఆట ఆఖరుకు సర్దేశాయి, సోల్కార్ క్రీజ్ వద్ద వున్నారు.

స్కోరు వివరాలు : మైసూరు మొదటి ఇన్నింగ్స్ 309 (జగన్నాథ్ 68, కీర్మణి 75) బొంబాయి మొదటి ఇన్నింగ్స్ నాలుగు వికెట్లకు 266 (అశోక్ మన్‌కడ్ 60, వాడేకర్ 91, సర్దేశాయి బ్యాటింగ్ 85)

మరొక సెమీ ఫైనల్‌లో రాజస్థాన్ జట్టు గెలుపు

జైపూర్, మార్చి 22— ఇక్కడ జరుగుతున్న రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచిలో రాజస్థాన్ జట్టు బెంగాల్ జట్టును ఇన్నింగ్స్ 34 పరుగులతో ఓడించింది.

మొదటి ఇన్నింగ్సులో 74 పరుగులకే అవుటయిన బెంగాల్ జట్టు రెండవ ఇన్నింగ్సులో కూడా 134 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యారు. బెంగాలీ పతనానికి ప్రధాన కారకులు రాజస్థాన్ జట్టులోని బౌలర్స్ తైలాస్ పట్టాని, సలీమ్ దురాని. పట్టాని 61 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, దురాని 42 పరుగులకు మూడు వికెట్లు తీసుకున్నారు.

రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో లక్ష్మణ్‌సింగ్ (88), దురాని (61) ఎక్కువ పరుగులు చేశారు.

స్కోరు వివరాలు : బెంగాల్ జట్టు మొదటి ఇన్నింగ్స్ 74, రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ 243, బెంగాల్ రెండవ ఇన్నింగ్స్ 135.

కౌశం ఆలీకి, బేడీకి అర్జున అవార్డులు

న్యూఢిల్లీ, మార్చి 22— టేబుల్ టెన్నిస్‌లో జాతీయ ఛాంపియన్‌షిప్‌ను సాధించిన హైదరాబాద్‌వాసి కౌశం ఆలీకి ఆస్ట్రేలియా జట్టుతో క్రికెట్ మ్యాచ్‌లో అద్భుతంగాబౌల్ చేసిన బిషన్‌సింగ్ బేడీకి మరి ఎనిమిది మందికి అర్జున్ అవార్డులు ప్రకటించారు.

1969 సంవత్సరానికి క్రీడలలో అద్వితీయ ప్రతిభచూపిన క్రీడాకారులుగా ఈఅవార్డులు పొందనున్న పదిమందిలో భారతీయ రీతిరెజిలింగ్‌లో ప్రతిభావంతుడైన చండీరామ్ కూడా వున్నారు.

కృష్ణాజిల్లా క్రీడామండలి టెన్నిస్ టోర్నమెంట్స్ ఫలితాలు

బందరు, మార్చి 22— కృష్ణాజిల్లా క్రీడా మండలి ఆధ్వర్యాన టెన్నిస్ టోర్నమెంట్స్ ఈనెల 14, 15 తేదీలలో జరిగాయి.

సింగిల్స్ పోటీలో బందరుమున్సిపాలిటీకి చెందిన శ్రీ జి. ఎస్. రామచంద్రరావు విజేతలుగావచ్చారు. రన్నర్స్ అప్‌గా నూజివీడు రెవిన్యూ డివిజన్‌కు చెందిన శ్రీ వి. కొండలరావు వచ్చారు.

డబుల్స్ పోటీలో బందరు పురపాలక సంఘానికి చెందిన శ్రీయుతులు రామచంద్రరావు, కె. సుబ్రహ్మణ్యం గెలుపొందారు. నూజివీడు రెవిన్యూ డివిజన్‌కు చెందిన శ్రీయుతులు వై. వి. రంగస్వామి, వి. కొండలరావులపై ఈ జట్టు విజయం సాధించింది.

బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ ఎస్. శ్రీధరం అధ్యక్షత వహించారు.

ఎల్. ఐ. సి. డివిజనల్ మేనేజర్ శ్రీ ఎం. రామారావు బహుమతులు పంచిపెట్టారు.

నాగార్జునసాగర్ లాల్‌బహదూర్ కాల్వ పనిలో జాప్యం

ఆరోపణపై శాసనమండలిలో మంత్రి ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22— నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు చెందిన లాల్‌బహదూర్ కాల్వపై పనిలో విపరీత జాప్యం జరుగుతున్నదనడం వాస్తవంకాదని నిన్న శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎన్. సిద్దారెడ్డి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు జవాబిస్తూ పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలపై 1954—55 నుంచి సంవత్సరం వారీగా ఖర్చుచేసిన మొత్తాలను గురించిన ప్రకటనను మంత్రి సభ ఎదుట వుంచారు.

ఈ ప్రకటన ప్రకారం 1970 జనవరి 31 వరకు కుడికాల్వపై మొత్తం రు 4.311 లక్షలు ఖర్చుకాగా ఎడమ కాల్వపై ఇదే కాలంలో రు 3.263 లక్షలు వెచ్చించారు.

శ్రీ వి. రామారావు ప్రశ్నకు జవాబిస్తూ, మనేరు ప్రాజెక్టు అలుగుకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాన్ని ఈ వరకేచేపట్టరని మంత్రి తెలియజేశారు.

మనేరుకు అవరంగా అందిదున్నర వైళ్ళ మేరకు పోవడంవాడు ప్రధాన కాల్వను విస్తరింప జేయడంపై ఎరిగోదన పూర్తయిందని ప్రాజెక్టు సంపూర్తి అయే విషయం వత్తుడ ప్రణాళికా కాలంలో తగు నిధులు లభ్యం కావడంపై ఆధారపడివున్నదని మంత్రి వివరించారు.

"భూములు లేని పేదవాడు" అన్న మాటకు నిర్వచనం

అసెంబ్లీలో మీమాంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22 —రెవిన్యూ వ్యవహారాలు తనకు అంత బాగా తెలియవని రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్న రాష్ట్ర అసెంబ్లీలో మరొకసారి బుజాయ చేసుకొన్నారు.

"భూమిలేని పేదవాడు" అంటే నిర్వచనం ఏమిటి? బంజరు భూముల పంపిణీకి సంబంధించి శ్రీ కూకుపూడి ప్రభాకరరావు ఒక ప్రశ్న అడిగారు.

ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి శ్రీ తిమ్మారెడ్డి విపులంగా మాజీరెవిన్యూ మంత్రి శ్రీ పి. వి. రాజుతోపాటు పలువురు సభ్యులు పెక్కు నిర్వచనాలు చెప్పారు. ఆ నిర్వచనం తాను కనుగొనగలనని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

బంజరు భూముల పంపిణీ సక్రమంగా జరుగుతున్నదా లేదా అని తెలుసుకొనడానికి "భూములులేని పేదవారికి" అన్న పదానికి ఖచ్చితమైన నిర్వచనం అవసరమని శ్రీ ప్రభాకరరావు అన్నారు.

శ్రీ బి. యస్. మూర్తి

న్యూఢిల్లీ, మార్చి 22— కేంద్ర మంత్రి శ్రీ బి. యస్. మూర్తి హైదరాబాద్ పర్యటన అనివార్య కారణాలవలన రద్దుచేసుకొనవలసి వచ్చినదని ఆయన ప్రైవేట్ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

రైలు ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న 46 మందికి గాయాలు

బొంబాయివద్ద దుర్ఘటన

బొంబాయి, మార్చి 22 — క్రిక్కిరిసిన ప్రయాణీకులతో సెంట్రల్ రైల్వే సబర్బన్ రైలు కిన్న ఉరడం పాలెల్, చింబోర్లి స్టేషన్ల మధ్య పయనిస్తున్నప్పుడు ఉక్కిరి బిక్కిరి వల్ల తనిలి ఫుట్‌బోర్డుపైగల 46 మంది క్షతగాత్రులైనారు.

వీరిలో 23 మంది రైలుల్లా హాస్పిటల్‌లో చేర్చారని రైల్వే ప్రతినిధి తెలియజేశారు.

రైలును కొంతసేపు నిలిపివేసిన తర్వాత పరిస్థితిని చెయ్యనప్పటికి పనులు పురోగమించడానికి అనుమతించారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ సర్వీసుల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మార్చి 22— ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నేటినుంచి యథావిధిగా సర్వీసులను ప్రారంభించినట్టు చెయిర్మన్ మోహన్‌కుమార్ మంగళం నిన్న సాయంత్రం ప్రకటించారు.

లిఖితపూర్వకమైన ఆదేశాలు లేనిదే పని చేయజాలమని ఉద్యోగులు నిరాకరించిన పరిణామంగా మూడు రోజుల నుంచి సర్వీసులకు అంతరాయం వాటిల్లినట్టు అయిన చెప్పారు.

ఈ పరిస్థితి పీర్పడడానికి ఉద్యోగుల సంఘంలో పైమనిస్థాలే కారణమని మోహన్‌కుమార్ మంగళం విమర్శించారు.

సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికితే ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం బట్టకు కలుగుతుంది

ఈ శోధన చేసి చూడండి

2 సమంగా మాసిన దుస్తులను తీసుకోండి. వాటిలో ఒక దానిని ఏ పురాతన పౌడర్‌తోనైనా వుతకండి. తరువాత దానిని మరల వుతకండి.

ఇప్పుడు మరియొక దుస్తును ఒక్కసారే వుతకండి సూపర్ సర్ఫ్‌లో (3 పెద్ద చెంచాల నిండుగా ఒక బార్బీడు నీళ్లలో అనుకూలం.)



సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికిన వస్త్రం దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు సార్లు వుతికిన వస్త్రం కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నదని విస్పష్టమైన లేబొరేటరీ శోధనలు మరల మరల నిరూపించాయి. రెండవ రకమును కోరకండి. భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్ : సూపర్ సర్ఫ్ అడగండి. (సూపర్ సర్ఫ్ అనే గుర్తుగల ప్యాకెట్ లోను, ప్యాకింగ్‌లోను మాత్రమే అమ్మబడుచున్నది.)

అవ్యక్తానం చూడండి

సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపుచేసే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు.)

లింటాస్-SU.81-148 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

Which other medium is so easily available to thousands like him, every day, at so little cost?

Tradesman's tour. Salesman's journeycycle. Men constantly on the move. Almost no permanent address. How do you reach them? Well, wherever they are, in Bombay or Barmer, Calcutta or Kozikhode, Madurai or Mettupalayam you can be sure of one thing—they're buying the morning paper, they are picking up their favourite magazines. It's the one thing available everywhere.

Wherever they are, they want to keep in touch with the world of trade and business, buying and selling opportunities, entertainment, stocks, shares and prices. A solid 50%* of just the sales and working class people alone read Newspapers. The readership of advertisements in Periodicals too is as high as 50.4%* in the Rs. 301 to 500 earning group. And it rises steadily with better education** and better earning capacity, reaching a high 61.9% amongst post-graduates.

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand.

* (A.S.P. Readership Survey.)

** (Remember literacy is growing in this country at the rate of 5 million persons per year—and readership is growing with it.)

Address through the Press —it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by

THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/160, IENS

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada
Editor : Narla VenkateswaraRao.